తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 22 నవంబర్ 2024 | పేజీలు-17

# ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంది



- వారు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.. భట్టి విక్రమార్క వార్నింగ్
- ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుంది

హైదరాబాద్

కుల గణనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తా రు. ఎందరు కుట్ర చేసినా కుల గణనను విజయవంతం చేస్తామని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియా సమావేశం - మిగతా2లో

# మనుషులు జీవించే చోట మందుల కంపెనీలు పెట్టొద్దు

**మహిళల పట్ల అర్థరాత్రి అనుచితంగా ప్రవర్తించడం తీవ్రంగా ఖండిస్తున్నాం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాశ్య పద్మ**



**కొడంగల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :**

ఫార్మా కు వ్యతిరేకంగా రైతుల పక్షాన ఎర్రజెండాలు చివరి వరకు నిలబడతాయని లగచర్ల తదితర గ్రామాలు ఏమైనా కల్లోలిత ప్రాంతమా, నక్సలైట్లు, ఉగ్రవాదులు నివసించే కల్లోలిత ప్రాంతమా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాశ్య పద్మ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ నాయకులు పాపన్న, నాయకురాలు రమ, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం సుధాకర్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, ఎస్ యు సి ఐ (సి) రాష్ట్ర కార్యదర్శి మురారి, సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, - మిగతా2లో

## బీఆర్ఎస్ మహాధర్నాకు
# హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి
- వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది

## సమాజం మొత్తం మన కుటుంబమే అని
# భావించి విధులు నిర్వర్తించాలి

## మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ

**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజా జ్యోతి)**

సమాజం మొత్తం మన కుటుంబమే అని భావించి పోలీసులు విధులు నిర్వహించాలని మల్టీజోన్-2 ఐజిపి వి.సత్యనారాయణ తెలిపారు. వికారాబాద్ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 2024 సంవత్సరం బ్యాచ్ లోని 271 ఏఆర్ ఎస్ సి టి పి సి ల దీక్షాంత్ (పాసింగ్ అవుట్ ) పరేడ్ ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రామగుండం నుండి 119 మంది, సిద్దిపేట్ నుండి 60, కొమరం భీమ్- ఆసిఫాబాద్ నుండి 58 మంది మహబూబాబాద్ నుండి 34 మంది మొత్తం 271 మంది పాసింగ్ ఔట్ పరేడ్ లో పాల్గొన్న ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి ని డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఐజి పోలీస్ అధికారులతో కలసి దీక్షాంత్ పరేడ్ ప్లటూన్ల వారీగా టర్న్ ఔట్ పరిశీలించార. తర్వాత డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ ట్రైనింగ్ వివరాలతో పూర్తి నివేదికను చదివి వినిపించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఎల్.సురేశ్ ఐజి ఆదేశాలమేరకు పాసింగ్ ఔట్ పరేడ్ "మార్చ్ పాస్ట్" నిర్వహించారు. డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ దీక్షాంత్ పరేడ్ లో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి రాజ్యాంగ బద్దంగా, - మిగతా2లో



# మనుషులు జీవించే చోట మందుల కంపెనీలు పెట్టొద్దు

-మొదటిపేజీ తరువాయి

న్యూ డెమోక్రసీ ఆకుల పాపయ్య లు అన్నారు. లగచర్ల,రోటి బండ తండా, హక్కింపేట్, పోలేపల్లి, పులిచెర్లకుంట తండాలలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ గోవర్ధన్, సిపిఐ పాశ్య పద్మ,ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుదకర్, సిపిఐ ఎంఎల్ ప్రసాద్,ఎస్ యుసిఐసి రాష్ట్ర కార్యదర్శి మురహరి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, ఆర్.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, లు ఫార్మా బాధిత రైతులతో కలిసి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పాశ్య పద్మ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ నాయకులు పాపన్న, నాయకురాలు రమ, ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం సుధాకర్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, ఎస్ యు సి ఐ (సి) రాష్ట్ర కార్యదర్శి మురారి, సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు, న్యూ డెమోక్రసీ ఆకుల పాపయ్య లు మాట్లాడుతూ ఫార్మా కు రైతులు భూములు ఇవ్వమని చెబుతున్న ప్రభుత్వం బలవంతంగా భూములు లాక్కోవాలని చూస్తుందని, ప్రజాభిప్రాయం తీసుకోకుండా గ్రామ సభలు నిర్వహించకుండా భూమి తీసుకునేందుకు రావడం సరైనది కాదన్నారు. దాదాపు 1350 ఎకరాల భూమి రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా పేరుతో తీసుకునేందుకు ప్రయత్నిస్తుందని గతంలోనే భూమి లక్కునందుకు నోటిఫికేషన్ ఇచ్చారని అమలు చేసేందుకు అభిప్రాయాలు స్వీకరించేందుకు వచ్చిన కలెక్టర్ కలెక్టర్ రైతులు ఆవేదనతో, ఆక్రోషంతో, బాధతో దాడి చేశారని దాడిని ఖండిస్తున్నామన్నారు, ఫార్మా కంపెనీ పేరుతో ఇక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు తీసుకుంటామని చెప్పడంతో మనోవేదనకు గురవుతున్నార అన్నారు. రాత్రి సమయాలలో తలుపులు పగలగొట్టి, కరెంటు తీసి, ఇంటర్నెట్ బంద్ చేసి మహిళలపై దౌర్జన్యం చేస్తూ ఇండ్లల్లో ఉండే మగవాళ్లను తీసుకెళ్లి అరెస్టు చేశారన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేసి కేసులు తొలగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లగచర్ల గ్రామాల ప్రజల రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు, 2013 చట్టం పార్లమెంటులో ఆమోదించబడిందని ప్రజల ఆమోదం లేకుండా రెండు పంటలు పండే భూమి లాక్కోవడం చట్ట విరుద్ధమన్నారు, చిత్త విరుద్ధమైన చర్యలు అమలు జరగడానికి వీలేదన్నారు. ఫార్మా కోసం ఒక ఎకరం కాదు కదా ఒక సెంటు తీసుకోవడానికి వీల్లేదని ప్రజల తరఫున మాట్లాడుతున్నామన్నారు. ఇక్కడి ప్రజల భూములు దక్కేవరకు ఎర్రజెండాలు మీ వెంట ఉంటాయన్నారు. మీరు ధైర్యంగా ఉండండి మేము హామీ ఇస్తున్నాం మీ తరఫున పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ అంశాన్ని రాజకీయం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఈ ఘటనకు పాల్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వం వాదన తీసుకొస్తున్నారు అన్నారు. సురేష్ అనే నాయకుని ముందు పెట్టి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాపపు పార్టీ అని గతంలో ఫార్మా కోసం ఇబ్రహీంపట్నంలో 13 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రయత్నం చేస్తే ఎర్రజెండా పార్టీలు అనేక ఉద్యమాలు ధర్నాలు నిర్వహించడంతోనే రైతులకు ప్రభుత్వం భూమి ధర పెంచి ఇచ్చారన్నారు. 13వేల ఎకరాలు ఇబ్రహీంపట్నంలో తీసుకున్న భూమి ఎక్కడికి పోయిందన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేయడం ద్వారా విషపదార్థాలు వెదజల్లబడతాయని ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని మనుషులు జీవించే చోట మందుల కంపెనీలు పెట్టొద్దని అక్కడ ప్రజలు ధర్నాలు చేయడంతో ప్రభుత్వం రద్దుచేసి ఇక్కడ ప్రజలు అమాయకులని ఫార్మా పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. 1156 ఎకరాల సీలింగ్ భూమి కొడంగల్ లో ఉందని ఈ భూమి తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం గుడ్డి గుర్రాల పండ్లు తోముతుందా అన్నారు, కోడంగల్ నారాయణపేట ప్రాజెక్టు కోసం 350 కిలోమీటర్ల పాదయాత్ర చేశామని మా పాదయాత్ర ఫలించి ప్రభుత్వం ఇప్పటికైనా నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసిందని అన్నారు. ఫార్మా ఏర్పాటు చేసి నారాయణపేట, కోడంగల్ ఎత్తిపోతల పథకం నీటిని ఫార్మా కు ఇవ్వాలని ఆలోచనతో ప్రాజెక్టు నిర్మిస్తున్నారేమో అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఆరు గ్యారంటీలు ఇచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడో గ్యారెంటీ ఇస్తున్నానని ప్రకటించారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆ ప్రజాస్వామిక పాలను కొనసాగిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్వేచ్ఛ ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయం చుట్టూ ఉన్న కంచెలను బుల్డోజర్లతో తొలగించడం సంతోషమని అప్పుడు మాట్లాడిన ప్రజాస్వామ్యం ఎక్కడ అని ప్రశ్నించారు. మూసీ నది, హైడ్రా, గ్రూప్1, దామగుండం 12 లక్షల చెట్ల నరికివేతలు దాని గురించి కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందానికి వచ్చారని మరి ప్రజాస్వామ్యం ఎక్కడ పోయిందని, ప్రతిపక్ష పార్టీలతో ఎందుకు మాట్లాడలేదు చెప్పాలన్నారు. నాగ చర్ల లో ఫార్మా పెట్టేటప్పుడు ఎవరిని సంప్రదించలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈ విధంగా పాలిస్తామంటే ఒప్పుకునేది లేదన్నారు. సంక్షోభంలో సంక్షేమం తీసుకురావాలన్నారు. లగచర్ల పరిసర ప్రాంతాలు కల్లోలిత ప్రాంతమ నక్సలైట్లు, ఉగ్రవాదుల కల్లోలిత ప్రాంతమా ఎందుకు ఇంత మంది పోలీసులు పెట్టారన్నారు. రైతు కంట కన్నీరు పెట్టించిన ప్రభుత్వాలు చరిత్రలో మిగలలేదన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి ప్రభుత్వాలను ఎన్నుకోవడం సిగ్గుగా ఉందన్నారు. పంటలు పండే భూములు నాశనం చేసేందుకు ఒప్పుకునేది లేదని అన్నారు. ఫార్మాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం పూర్తిగా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమం ఇంతటితో ఆపాలని రైతులను పిలిచి ప్రభుత్వం సామరస్యంగా పరిష్కారం చేసుకోవాలన్నారు. వామపక్షాలు ఉమ్మడిగా మెమోరండం తయారుచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందిస్తామని ఫార్మాను రద్దు చేసేందుకు రేవంత్ రెడ్డితో చర్చిస్తామని ఒప్పుకోకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు. సిపిఎం జిల్లా కార్యదర్శి మహిపాల్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య. శ్రీనివాస్. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి గంటి సురేష్. పీరు మహమూద్. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శివర్గ సభ్యులు కే. రమా. ఎస్ ఎల్ పద్మ. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, మల్లేష్. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి గీత తదితరులు పాల్గొన్నారు.

## సమాజం మొత్తం మన కుటుంబమే అని భావించి విధులు నిర్వర్తించాలి

-మొదటిపేజీ తరువాయి

క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేస్తాం అని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం వివిధ రంగాలలో విజేతలుగా నిలిచిన ట్రైనీ కానిస్టేబుల్ లకు ముఖ్య అతిథి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఇందులో బెస్ట్ ఇండోర్ ఎస్.నాగేందర్, బెస్ట్ ఔట్ డోర్, బెస్ట్ అల్ రౌండర్ గా ఎల్.సురేష్, బెస్ట్ ఫైరర్ గా ఓ.వినోద్ కుమార్ లకు బహుమతులు ఇవ్వడం జరిగింది. అనంతరం ఐజి మాట్లాడుతూ తెలంగాణ ఊటీగా పేరు పొందిన వికారాబాద్ లోని శిక్షణ కేంద్రంలో విజయవంతంగా ప్రాథమిక శిక్షణ ముగించుకొన్న 271 మంది కానిస్టేబుల్ లకు హార్థిక శుభాకాంక్షలు తెలిపి, పోలీస్ డిపార్ట్మెంట్ లోకి స్వాగతం చెప్పారు. శిక్షణలో పాల్గొన్న 271 మంది అభ్యర్థులలో అందరూ కూడ అన్నీ పరీక్షలలో ఉత్తీర్ణులు అవ్వడం జరిగింది. ఎంతో కష్టపడి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి , డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ , వైస్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, ఇండోర్ ,ఔట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులు విజయవంతగా ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. విధులను చాలా చక్కగా , రాజ్యాంగ బద్దంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేయాలని, ప్రజల శాంతిభద్రతల కొరకు ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల ద్వారా నియమించబడి, అన్నీ అంశాలలో పూర్తిగా శిక్షణ పొంది శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థనే పోలీసు డిపార్ట్మెంట్. నేటి కాలం లో ప్రజలకు పోలీస్ పరోక్షంగాను లేదా ప్రత్యేక్షంగాను సహాయం చేస్తుంది. పోలీస్ లేని సమాజాన్ని ఊహించలేము. సమాజంలో నేరస్థులను, క్రిమినల్స్, రౌడీస్, సస్పెక్ట్స్ లను అదుపులో పెట్టడానికి పోలీస్ డిపార్ట్మెంట్ చాలా అవసరం. ఎన్నో రకాలైన ఛాలెంజ్ లను తట్టుకొనే విధంగా, సున్నితంగా, కఠినంగా, క్రమశిక్షణతో ఉండే విధంగా ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ లో నేర్పడం జరిగిందన్నారు. విధులు నిర్వహించే టప్పుడు సహనం, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, ధైర్యంతో విధులు నిర్వర్తించాలన్నారు. అప్పగించిన భాధ్యతలు సక్రమంగా సద్వినియోగం చేసుకొవాలని సూచించారు. ప్రధానంగా ప్రజల రక్షణ మన భాధ్యత అని, వారి హక్కులను, ఆత్మగౌరవం భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలన్నారు. సమాజం మొత్తాన్ని మన కుటుంబంగా బావించాలి. ముఖ్యంగా పోలీస్ ఉద్యోగంలో క్రమశిక్షణ అనేది చాల ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యం పని వత్తిడి, ప్రతికూల పరిస్థితులలో భాధ్యతలు నిర్వహించాల్సి వుంటుంది కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఫిట్నెస్ చాల ముఖ్యమైనదనిఅన్నారు.అనంతరం ఐజి విజయవంతంగా తొమ్మిదినెలల ట్రైనింగ్ పూర్తి చేయడంలో భాగం అయిన డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్ కి, డిటిసి డిఎస్పి విజయ్ కుమార్ కి, ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ సభ్యులకు అందరికీ మేమొంటొలు ఇచ్చి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిసి ప్రిన్సిపాల్ పివి మురళీధర్, జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి , డిటిసి డిఎస్పీ విజయ్ కుమార్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , ఎఒ జోతిర్మని, ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఇండోర్, ఔట్ డోర్ ఫ్యాకల్టీ , ట్రైనీ కానిస్టేబుల్ లు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ :** మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విరమ్శలు చేశారు.

**కేటీఆర్ పోస్టు సారాంశం..**

'ఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు-మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అక్కడ గొడవలు ఏం జరగలేదు ?-మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది ? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది ? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది ? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్షల పాలన, ఆంక్షల పాలన.. మొత్తంగా రాక్షస పాలన.. ఖబర్దార్ రేవంత్.. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది. జై తెలంగాణ.' అంటూ పోస్ట్ చేశారు కేటీఆర్.

**ఖమ్మం మార్కెట్‌లో ధర్నా..**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్‌లో ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, హరీష్ రావు, గంగుల కమలాకర్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు పాల్గొననున్నారు. గురువారం రాత్రికే ఖమ్మం చేరుకోనున్నారు మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్. శుక్రవారం ఉదయం 7 గంటలకు పత్తి కొనుగోలు చేయాలంటూ ధర్నా చేపట్టనున్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు అందజేత



నవంబర్ 22 మెదక్ జిల్లా

రేగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు 62 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పిసిసి సభ్యులు మనూరి కిషన్ వట్టిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి మాజీ జెడ్పిటిసి యాదగిరి మండల అధ్యక్షులు దిగంబర్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ కృష్ణ మాజీ కోఆప్షన్ చోటు మియా నరేందర్ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా రేగోడు మండల తాసిల్దార్ నరేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చిక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు గజ్జి సంగమేశ్వర్ ఫాజిల్ దేవేందర్ పాటిల్ మరియు ఆర్ ఐ ఫిరోజ్ ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు



జహీరాబాద్, నవంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం బాలికల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి లలిత కుమారి అన్నారు. గురువారం ఝరాసంగంలోని జడ్పీహెచ్ఎస్ లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడ పిల్లలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. బాలికలను ఎవరైనా వేధించినా, ఇబ్బందులకు గురిచేసినా 181, 1098 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో అంజమ్మ,డి ఎచ్ ఈ డబ్లూ జెండర్ స్పెషలిస్ట్ యాదగిరి,విశాల,సూపర్‌వేజర్స్ అనితాకుమారి, ప్రధానోపాధ్యాయులు దామోదర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు త్వరగా లారీలను అన్లోడ్ చేసుకోవాలి

-ఎస్ఐ మమ్మద్ గౌస్

కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్సై మహమ్మద్ గౌస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను వెంట వెంటనే అన్లోడ్ చేసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ విధంగా చేయడం వల్ల లారీల కొరత ఉండదని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం త్వరగా రైస్ మిల్లర్లకు చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సన్నాలకు 45 మంది రైతుల ఎంపిక ఏ ఈ ఓ వినీత భవాని





కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల కేంద్రంలో సహకార సంఘం ద్వారా జరుగుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ఏఈఓ వినీత భవాని గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 6 ఎమ్ ఎమ్ కంటే తక్కువ గల పొడవు,2 ఎమ్ ఎమ్ కంటే తక్కువ గల వెడల్పు కలిగి ఉన్న సన్న రకం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిబంధనలు ఉన్నాయని నిబంధనలకు అనుగుణంగా 45 మంది రైతుల వరి ధాన్యాన్ని పరిశీలించగా ప్రభుత్వం సన్న రకం కొనుగోలు చేసే నిబంధనలకు సరి సమానంగా ఉన్నాయని వీరు ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ కు ఎంపికైనరని. అంతేకాక తేమ శాతం 13 నుండి 14 వరకే ఉండాలని ధాన్యాన్ని తుర్పారా పట్టిన తర్వాతనే కాంట వద్దకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ నాగూర్ మనోహర్, రైతులు పాల్గొన్నారు.

# క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యం





-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి )21 నవంబర్ 2024

సమగ్ర కుటుంబ సర్వే క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా 516 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ. సామాజిక ఆర్థిక, విద్య, రాజకీయ కుల సర్వే కంప్యూటర్ ఆపరేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకుండా క్వాలిటీ డేటా ఎంట్రీ ప్రధాన లక్ష్యంగా ప్రణాళిక ప్రకారం డేటా ఎంట్రీ చేయాలని ఆపరేటర్లు చేసిన డేటా ఎంట్రీని ఎన్యుమరేటర్ తప్పనిసరిగా పరిశీలించి ఓకే చేయాలన్నారు. జిల్లాలో సమగ్ర సర్వే నిన్నటి వరకు 86% శాతం పూర్తయిందని తెలిపారు. 516 డేటా ఎంట్రీ ఆపరేటర్లను ఇందుకోసం నియమించినట్లు తెలిపారు, 20 మంది ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు 04 ఎంపీ ఎస్వోలు-19 ఈ డేటా ఎంట్రీ లో పాల్గొంటారని తెలిపారు. అంతకుముందు సామాజిక ఆర్థిక విద్యా రాజకీయ కుల సర్వే డేటా ఎంట్రీ పై రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఈడియం సందీప్ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు యూజర్ ఐడి పాస్వర్డ్ ఇవ్వడం జరుగుతుందని లాగిన్ అయిన తర్వాత పాస్వర్డ్ చేంజ్ చేసుకోవాలని లైవ్ సర్వర్ ప్రొటెక్షన్ అనే వెబ్సైట్ను ఉపయోగించాలన్నారు సందీప్ వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ముఖ్య ప్రణాళికాధికారి బద్రీనాథ్, సంబంధిత ఎంపీడీవోలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవాటు చేసుకోవాలి

-ప్రధానోపాధ్యాయులు కరుణాకర్

మెదక్ (ప్రజాజ్యోతి )

జన విజ్ఞాన వేదిక ద్వారా విద్యార్థులలో శాస్త్రీయత దృక్పథంపట్ల అవగాహన కల్పించేందుకు ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేలి ఘనపూర్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ అన్నారు. చెకుముకి మండలస్థాయి పోటీలు గురువారం హవేలి ఘనపూర్ పాఠశాలలో జరగగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి మరువలేనిదని చెకుముకి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులా, పలు పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్యామల, రాజేశం, రమేష్, శశికుమార్, అశోక్, బాను, స్వప్న తదితరులు పాల్గొన్నారు. చెకుముకి మండల స్థాయి పోటీలలో భాగంగా ఆంగ్ల మాధ్యమం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవేలి ఘణపూర్ విద్యార్థులు దినేష్, మోషా, చరణ్ మరియు తెలుగు



విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపల్లి విద్యార్థులు రవి కిషోర్, త్రిష, మనీష్వర్ లు మండల స్థాయిలో ప్రథమంగా నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనారు.

# ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన





**- ఆటపాటలతో అవగాహన సారధి కళాకారులు**
**- జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శన.**

మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రజా పాలన జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా నర్సాపూర్ మండలం, నర్సాపూర్ , జక్కపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలు సారధికళాకారులచే పాటలు పాడారు . గ్రామాలలో ప్రజాపాలన పైన ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా ఇప్పటివరకు ప్రజలకు చేరువైన మరియు చేరనున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ వివరించారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమంలో ప్రజాపాలన కళాయాత్రతో పల్లె పల్లె తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారు, పండుగలా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తూ పథకాల పైన అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ సిద్దులు సాంస్కృతి సారధి తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

జహీరాబాద్, నవంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల దేవరంపల్లి గ్రామానికి చెందిన మొహమ్మద్ అఫ్రోజ్ తండ్రి నసీర్ సాబ్ వయసు 24 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి ప్రవేట్ ఉద్యోగి నివాసం దేవరంపల్లి గ్రామం ఝరాసంగం మండలం గురువారం నేను మధ్యాహ్నం మా గ్రామస్తుల పెండ్లి జహీరాబాద్ లో ఉండగా నేను వెళ్ళినాను. మా తండ్రి అయిన మహమ్మద్ నజీర్ న్నాఫ్ బాబు సాబ్ వయసు 49 సంవత్సరాలు కులం ముస్లిం కూడా వచ్చినాడు. నేను పెళ్లి అయినాకా ఇంటికి వెళ్ళమని చెప్పి నేను డ్యూటీకి వెళ్ళినాను. నేను సాయంత్రం 6: 30 నిమిషాలకు డ్యూటీ నుంచి ఇంటికి రాగ ఇంటి వద్ద మా తండ్రి కనిపించలేదు. నేను చుట్టుపక్కల అంతా వెతికిన కానీ అతని జాడ తెలియలేదు. గురువారం తెల్లవారు జామున 5 గంటల 30 నిమిషాలకు నాకు సమాచారం చిలమామిడి గ్రామస్తుల ద్వారా వచ్చింది. ఏమనగా ఎవరో ఒక వ్యక్తి చిల మామిడి జీర్ల పల్లి గ్రామాల మధ్య గల రోడ్డు పక్కన ఉన్న ఆలుగడ్డ పొలంలో కరెంట్ షాక్ తో చనిపోయాడు అని నేను వెంటనే అక్కడకు వెళ్లి చూడగా గురువార%శీ% ఉదయం మా తండ్రి రోడ్డు పక్కన ఉన్న ఆలుగడ్డ పొలంలో కాలకృత్యాలు తీర్చుకోవ డానికి లేదా నీళ్లు త్రాగడానికి వెళ్లగా కరెంట్ ఉన్న జియో వైర్ కుడికాలు మడిమ వెనుక భాగం కు ఎడమకాలు చిలమండలం ముందు భాగంకు తగిలి కరెంట్ షాక్ కు అక్కడికక్కడే మరణించాడు. నేను విచారించగా అట్టి భూమి సర్వే నంబర్ 22 శంకరప్ప వ్యవసాయ భూమి అని దానిని జన్మల వెంకట్ కౌలుకు తీసుకొని ఆలుగడ్డ పంట సాగు చేస్తూ అట్టి పంటను అడవి పందుల నుంచి రక్షణ కొరకు వెంకట్ అక్రమంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకొనకుండా ఇలాంటి జాగ్రత్తలు పాటించ కుండా అది తగిలి కరెంటు షాక్ వచ్చి మనుషులు కానీ జంతువులు కానీ చనిపోతాయి అని తేల్చి కూడా జియో వారితో ట్రాన్స్ఫార్మర్ కు కరెంట్ కనెక్షన్ ఇచ్చి గోవర్ను ఆలుగడ్డ పంట చుట్టూ కంచెగా ఏర్పాటు చేయగా అది గమనించని మా తండ్రి దానికి తగిలి కుడికాలు మడిమ వెనుక భాగం కు ఎడమ కాలు కీల మండలం ముందు భాగంకు తగిలి కరెంటు షాక్ వచ్చి మృతుడు అక్కడి కక్కడే చనిపోయినాడు. కావున అక్రమంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎలాంటి అనుమ తులు తీసుకొనకుండా ఇలాంటి జాగ్రత్తలు తీసుకొనకుండా వెంకట్ జీవోవైర్కు కరెంట్ పెట్టి మా తండ్రి చావుకు కారణం అయినా వెంకట్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొన గలరని మనవి.



# ఆవుల రామమ్మకు నివాళు లర్పించిన నేతలు మండల నాయకులు

కొల్చారం,వెల్దుర్తి ,ప్రజాజ్యోతి :

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి నానమ్మ ఆవుల రామమ్మ దశదినకర్మ గురువారం నాడు మాసాయిపేటలో జరిగిన కార్యక్రమానికి రామాయంపేట మాజీ ఎమ్మెల్యే అంతిరెడ్డి గారి విఠల్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసినీ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి,కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ లు హాజరై ఆవుల రామమ్మ కు నివాళు లర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం మధుసూదన్ రెడ్డి, గంగసాని మహేశ్వర్ రెడ్డి, దేవన్న గారి శేఖర్,ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, మరెల్లి అనిల్ , గోవింద గారి శేఖర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు వారికి ఘనంగా నివాళులు అర్పించారు.



# టాక్సీ మోటార్ క్యాబ్ లకు ప్రభుత్వ సబ్సిడీ నిలిపివేత

**- పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్**



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):

టాక్సీ తో పాటు మోటార్ క్యాబ్ సబ్సిడీలను నిలిపివేస్తున్నట్లు పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టీ-ప్రైడ్ పథకంతోఎస్సీ, ఎస్టీ,అంగవైకల్య లబ్ధిదారులకు టాక్సీ, మోటార్ క్యాబ్ కొరకు అందిస్తున్న రాయితీని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డిసెంబర్ 1వ తేదీ నుండి కొనుగోలు చేసే వాహనములకు రాయితీని నిలిపివేయన్నట్లు ఆయన తెలిపారు.

# కుసుమ పంటను పరిశీలించిన

**-ఎమ్మెస్సీ అగ్రికల్చర్ రీసెర్చి స్టూడెంట్స్ సౌమ్య**




బషీరాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం మర్పల్లి, పర్వత్ పల్లి, ఎక్మాయి,జీవన్గి గ్రామాలలో గురువారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎమ్మెస్సీ రీసెర్చి స్టూడెంట్స్ సౌమ్య కుసుమ పంట పొలాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంలో సౌమ్య మాట్లాడుతూ కుసుమ పంటలో కొత్త రకమైన పురుగు మన తాండూర్ పరిసరాల గ్రామాలలో గమనించడం జరిగిందని అన్నారు గుజ్జాయా వీవెల్ అనే కొత్త రకమైన పురుగు సాధారణంగా గోధుమ పంటలో వస్తుందని గత రెండు సంవత్సరాల నుంచి మన ప్రాంతంలో కూడా వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజకుమార్, పి శ్రీనివాసరెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకటరెడ్డి, సాయిరెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ పథకాలకు నగదు చెల్లించొద్దు

**-మండల పరిషత్ ప్రత్యేక అధికారి యంఎ సత్తార్**

తాండూర్ నవంబర్ 21 ప్రజా జ్యోతి:

జిల్లావ్యాప్తంగా అనేకమంది రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులు అసక్తి కనబరుస్తున్న విషయంపై జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి, తాండూరు మండల పరిషత్తు ప్రత్యేక అధికారి సత్తార్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసే రైతులు సబ్సిడీ పరికరాల కోసం ఏ అధికారికి కూడా నగదు చెల్లించవద్దని తెలిపారు. బ్యాంకు ద్వారా చెల్లించేలా డిడి రూపంలో డబ్బులు కట్టాలని తెలిపారు. అంతేకానీ నగదు రూపంలో డబ్బులు చెల్లిస్తే రైతులు మోసపోయినట్లేనని గుర్తు చేశారు.

# ప్రభుత్వం వికాలాంగులకు పెన్షన్ రూ.6వేలు ఇవ్వాలి

-ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ



అందోలు, నవంబర్21 (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం వికాలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.6 వేలు ఇవ్వాలని ఎన్ పి ఆర్ డి కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ డిమాండ్ చేశారు. ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కమిటీ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం కన్సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి నాగరాజు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు వికాలాంగుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఉద్యమాలు చేపడుతున్నామన్నారు. ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న మహిళా శక్తి క్యాంటీన్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రమాదేవి, గ్రామ నాయకులు మహేష్, సత్యయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి అండగా ఉంటా

-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 21

మత్స్యకారుల అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు, గురువారం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో మత్స్యకారులకు చేయూతగా ప్రభుత్వం అందజేసే చేప పిల్లలను మత్స్యకారులతో కలిసి చెరువులో విడిచారు,వారి వెంట మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్,మాజీ జడ్పీ కో ఆప్షన్ మన్సూర్,మాజీ సర్పంచ్ లావణ్యమాధవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, గంగపుత్ర అధ్యక్షులు కుంట లక్ష్మణ్,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# వినతిపత్రం అందజేత

సిద్ధిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి:



బీసీ, ఎస్ సి, ఎస్ టి ఈ బీసీ ప్రజల సమస్యల పరిష్కారి ంచాలని ధర్మ సమాజ్ పార్టీ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు ఆధ్వర్యంలో తోగుట ఎమ్ ఆర్ ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దీపక్ రాజ్,మండల నాయకులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# అత్యధిక నాణ్యతగల సిమెంట్ తయారికి సీసీఐ కట్టుబడి ఉంది

- అడ్వర్టైజ్మెంట్ లేకుండా ప్రజల నమ్మకంతో 70శాతం సిమెంట్ అమ్ముడవుతుంది
- దేశ అవసరాల కోసం సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్థాపించబడింది
- తాండూర్ ప్లాంట్ సిమెంట్ అమ్మకాలలో మూడింట రెండొంతులవాట తెలంగాణదే
- ఢిల్లీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అలోక్ శుక్లా



వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):

ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ సిమెంట్ నమ్మకమైనదని ఎలాంటి అడ్వ టైజ్మెంట్ లేకుండా 60 నుంచి డెబ్బై శాతం దాకా ప్రజల నమ్మకాలతో సిసిఐ సిమెంట్ అమ్మబడుతుందని ఆ సంస్థ ఢిల్లీ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ అలోక్ శుక్లా తెలిపారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని హరిత రిసార్ట్ లో సీసీఐ సిమెంటర్ డీలర్, సబ్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సీసీఐ సిమెంట్ నమ్మకమైనదని, ప్రైవేట్ సంస్థలవలే మోసం చేసేది కాదని దేశంలోని సిమెంట్ అవసరాలను తీర్చడానికి 1965లో భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ స్థాపించబడిందన్నారు. దీనికి జిల్లాలోని తాండూర్ లో మూడు ఆపరేటింగ్ ప్లాంట్లు ఉన్నాయన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలకు, హిమాచల్ ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు సేవలు అందిస్తుందని కొనియాడారు. సిమెంట్ అవసరాలను తీర్చడానికి 1987లో తాండూర్ తాలూకా కరన్ కోట్ లో స్థాపించబడిందని గుర్తు చేశారు. ఆర్డినరీ పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (ఒపిసి), పోట్జోలానా పోర్ట్ ల్యాండ్ సిమెంట్ (పిపిసి) తో సహా అన్ని రకాల అధిక నాణ్యతగల సిమెంట్ తయారీ, వినియోగదారులకు విక్రయించడానికి సిసిఐ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్లాంట్ భారతీయ రైల్వేల కోసం కాంక్రీట్ స్లీపర్ల ఉత్పత్తిలో ఉపయోగించే ప్రత్యేక గ్రేడ్ సిమెంట్ అయిన ఓపీసీ 535 ను కూడా ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ మార్కెట్లలో సిసిఐని ప్రోత్సహించినందుకు సిసిఐ రిటైలర్లు, డీలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు సిసిఐ సిమెంట్ ప్లాంట్ జనరల్ మేనేజర్ శరత్ కుమార్, రీజినల్ మేనేజర్ ఉమేష్ కుమార్ సింగ్, సీనియర్ మేనేజర్ దివాకర్ శ్రీవాస్తవ, సీనియర్ మేనేజర్ పాండే, మేనేజర్ ఆఫీసర్లు పి.వెంకట్రాములు, రోహిత్ మిశ్ర, అసిస్టెంట్ ఆఫీసర్లు దేవరాజ్, బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలవస్థకు చేరిన తహసిల్దార్ కార్యాలయం

-పెచ్చులూడి పడుతున్న వైనం
-పట్టించుకోని అధికారి యంత్రం
-30 సంవత్సరాలకు పైబడిన భవనం



తాండూర్ నవంబర్ 21 ప్రజా జ్యోతి:

ప్రజలతో అనునిత్యం రద్దీగా ఉండే తహసిల్దార్ కార్యాలయం శిథిలవస్థకు చేరుకుంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1990 డిసెంబర్ 5న అప్పటి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కే బాపిరాజు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మేన్ టి దేవేందర్ గౌడ్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. వచ్చేనెల ఐదు నాటికి సుమారు 30 సంవత్సరాలకు పైన కావస్తున్నది. ఇప్పుడు ప్రజలతో రద్దీగా ఉండే తాహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు సైతం పైకప్పు పెచ్చులు ఎప్పుడు ఊడిపోతాయో కూడా తెలియని స్థితిలో విధులు నిర్వహిస్తున్నారు. ఎంతోమంది తాండూర్ నియోజకవర్గానికి నాయకత్వం వహించిన ఎమ్మెల్యేలు సైతం కార్యాలయం వద్దకు వచ్చిన కూడ తహసిల్దార్ భవనం నిర్మాణం కోసం ఆలోచించిన దాఖలాలు ఎక్కడ వినిపించలేదు. కార్యాలయంలో ఎంతో విలువైన భూమి పత్రాలతో పాటు అనేక రికార్డులు ఇట్టి కార్యాలయంలో భద్రపరిచినారు. ఇలాంటి కార్యాలయం శిథిలవస్థకు చేరడంతో ఇప్పుడు అధికారులు సైతం విధులు నిర్వహించేందుకు భయం గుప్పెట్లో కాలం వెల్లదిస్తున్నట్లు కనిపిస్తుంది.

# బీసీ కమిషన్ చైర్మేన్ నిరంజన్ ను కలిసిన వంశరాజ్ సంఘం నాయకులు



పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):

ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కమిషన్ ముఖ్య సమావేశంలో భాగంగా వంశరాజ్ కుల సంక్షేమ సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీ కృష్ణ, చిందం పాండు, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నాగసారం రమేష్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో వంశరాజ్ కులానికి పాత పేరు తిట్టు పదంగా ఉండడం వల్ల, దానిని 30 ఏళ్ల క్రితం ప్రభుత్వం "వంశరాజ్"గా మార్చి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పాత పేరును పూర్తిగా నిషేధించి, భవిష్యత్తులో కూడా మళ్ళీ పాత పద్ధతి పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టం చేయాలని బీసీ కమిషన్ చైర్మేన్ నిరంజన్ కు వినతి పత్రం అందజేశారు. మిషన్ ఛైర్మన్ జి.నిరంజన్ ఈ ప్రతిపాదనకు వెంటనే సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా కమిషన్ సభ్యులు రాయపోలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ లకు సంఘం తరపున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరుగు పాండు ఎల్లయ్య, పి కిష్టయ్య, లోకేష్, రవి, హనుమంతు, శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీ పరీక్షలో జిల్లా స్థాయికి ఎంపికైన కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు

**– తెలంగాణ జన విజ్ఞాన వేదికు చెకుముకి సైన్స్ సంబరాలు**

**కోడంగల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్**

తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ పోటీ పరీక్షలు చెకుముకి పోటీ పరీక్షలు గురువారం కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. చెకుముకి సైన్స్ పోటీ పరీక్షల్లో కొడంగల్ లోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ యొక్క పోటీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని పోటీ పరీక్ష నిర్వాహకుడు శ్రీనివాసులు తెలపడం జరిగిందని ఈ యొక్క చెకుముకి సైన్స్ పోటీ పరీక్షల్లో కొడంగల్ లోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు అరుణ్ కుమార్ , అబ్దుల్ బాసిత్, సుమయ్య ఫాతిమా లు జిల్లా స్థాయికి ఎంపిక అవ్వడం చాలా అభినందనీయమని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మక్సుద్ అలీ తెలిపారు.




అనంతరం తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో సహచర ఉపాధ్యాయులతో Grown విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే సైన్స్ , శాస్త్ర, సాంకేతిక రంగాలలో పట్టు సాధించాలని భవిష్యత్తులో సాంకేతిక రంగాలలో రాణించాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ , మరియు సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ప్రత్యామ్నాయ విధానాలే దేశానికి దిక్సూచి

**– సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి**

**కొమురవెల్లి,నవంబర్21(ప్రజాజ్యోతి)**

దేశంలో సిపిఎం ఆచరించే ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలే దేశానికి దిక్సూచి అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తిరెడ్డి పేర్కొన్నారు సిపిఎం పార్టీ కొమరవెల్లి మండల కమిటీ సమావేశం బద్దిపడగా కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్తిరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి జిల్లాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం నిర్వహించిన ప్రజా ఉద్యమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగిన పోరాటాలను స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను డిసెంబర్ 01,02తేదీలలో గజ్వేల్ పట్టణంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలలో చర్చించనున్నారని ఆయన తెలిపారు జిల్లాలో కార్మికులు రైతాంగం వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటం నిర్వహించిందని భూమిలేని పేదలకు భూములు ఇవ్వాలని వివిధ ప్రాజెక్టులలో భూములు రైతులకు ప్రత్యామ్నాయం చూపెట్టాలని ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని అనేక పోరాటం నిర్వహించిందని ఆయన అన్నారు .కేంద్రంలో ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ప్రపంచీకరణ సరళీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శించారు ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పుతోందని మండిపడ్డారు



మరోవైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ దేశంలో మత ఘర్షణలు సృష్టిస్తూ ప్రజల ఐక్యతకు విగాథం కలిగిస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గుర్తించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాలను రూపకల్పన చేసేందుకు మహాసభలు జరగబోతున్నాయని పేర్కొన్నారు.డిసెంబర్ 1న జరిగే బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారు ఈ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు సిపిఎం జిల్లా మహాసభలను జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేసేందుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద మండల కమిటీ సభ్యులు బోడిగం వరలక్ష్మి ఉల్లంపలి సాయిలు తాడూరు మల్లేశం భక్కెల్లి బాలకిషన్ దాసరి చక్రపాణి నీళబిక్షపతి తడకపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

# దుద్దెడలో ఘనంగా మత్స్య కారుల దినోత్సవం

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక**

మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మిద్దె శివకుమార్ ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మత్స్యకారులకు ప్రభుత్వము అండగా నిలవాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 21న మత్స్యకార దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని మత్స్యకార అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సొసైటీ జిల్లా డైరెక్టర్ చిలుముల నరహరి సంఘం అధ్యక్షులు కాట యాదగిరి, ఉపాధ్యక్షులు జగపతి నాగరాజు, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పోతుగంటి నాగరాజు, పెద్దమ్మ గుడి ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస్, కోశాధికారి చిలుముల కనకయ్య, మిద్దె భూమయ్య, జగపతి యాదగిరి, పాతర్ల కొండల్, జగపతి ఎల్లం, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**–చేర్యాల సిఐ శ్రీను**



**చేర్యాల ప్రజాజ్యోతి:**

మండలం లోని ముస్త్యాల గ్రామ శివారు లోని ప్రగతి స్కూల్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని సందర్శించారు. చేర్యాల సి ఐ శ్రీను ఎస్ఐ నరేష్, ఆర్ బి అధికారులు ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ మానవ తప్పిదం అధిక వేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి అన్నారు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అన్నారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం అవగాహన రాహిత్యంతో వాహనాలు నడపడం వల్ల తరచుగా యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపినారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ అధికారుల సమన్వయంతోధర్మో ప్లాస్టిక్ పెయింట్స్, హజ్డాడ్ మార్కర్, రేడియం స్టెడ్స్, బ్రింగ్ లెటర్స్, సైనింగ్ బోర్డ్స్,వేగ నియంత్రణ బోర్డు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**–ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ లోనే ధాన్యాన్ని రైతులు విక్రయించాలి**

**–దౌల్తాబాద్ మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్**



**రాయపోల్ నవంబర్ 21 ప్రజా జ్యోతి**

దౌల్తాబాద్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు తిరుమలాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు యాకటి ఆంజనేయులు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఐకెపి సెంటర్ లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అక్కడి రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం సేమ్ రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూసుకుంటున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఈఓ బాబు రాజు గ్రామ రైతులు కురుమ మధు గడ్డం రాజు నేరేడు బిక్షపతి తలారి నరసయ్య గ్రామ సిహెచ్ నర్సింలు రైతులు తదితరులు ఉన్నారు

# బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసిన

**-తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగల సాయి**



తొగుట నవంబర్ 21 (ప్రజా జ్యోతి ):

మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బోయిని కిషన్ ప్రమాదవశస్తు విద్యుత్ షాక్ గురై ఇటీవల మరణించగా వారి కుటుంబలను తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగాల సాయి ముదిరాజు. గురువారం రోజున పర్యరించి 50 కేజీల బియ్యని . అందజేశారు .ఈ కార్యమంలో లింగా ల కృష్ణ వెంకట్ చిక్కుడుగోపాల్.ప్రశాంత్. స్వామి. భర్రెంకల స్వామి. యాదయ్య బోయినీ భాలరాజ్.చెరుకు నరేష్ రెడ్డి.వంగ కనక్కయ్య.దూలం నవీన్. రాములు.లింగాల దర్గయ్య. చంద్రయ్య బరెంకల మల్లయ్య . శ్రీను.రవి.భాల రాజు.రాజ్ గౌడుగు వెంకట్ . గుడిసె బాబు.గంద్యాల అంజనేయులు.చిక్కుడు కర్ణకర్. సుధాకర్. స్వామి. యాదయ్య. కనకయ్య. శ్రీకాంత్.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాలోన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స కార్మిక దినోత్సవ వేడుకలు

**-తెలంగాణ ముదిరాజ్ మహాసభల జెండా ఆవిష్కరించిన**

**-మండల అధ్యక్షులు ఉల్లెంగుల సాయి కుమార్ ముదిరాజ్**



తొగుట నవంబర్21 (ప్రజా జ్యోతి ):

ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన తొగుటలో తెలంగాణ ముదిరాజు మహాసభల మండల అధ్యక్షులు, ఉల్లెంగుల సాయికుమార్ ముదిరాజ్, గురువారం రోజున మండల కేంద్రమైన తొగుటలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మత్స్య సంపదను పెంపొందించాల్సిన బాధ్యత ముదిరాజు కులస్తులందరిపై ఉందని గుర్తు చేశారు, మరియు ముదిరాజ్ కులస్తులను వర్గీకరణకు మార్చాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, మరియు మత్స్య కార్మికులకు చెరువులలో చేపలు పట్టుకునేందుకు వీలుగా రాయితీపై వలలు ద్విచక్ర వాహనాలు మరియు ఫోర్ వీల్స్ వెహికల్స్ ని తెప్పలను అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం నాయకులు బర్రెంకల మల్లేష్ ముదిరాజ్, బర్రెంకల స్వామి ముదిరాజ్, చిక్కుడు కరుణాకర్ ముదిరాజ్, లచ్చోళ్ళ గణేష్ ముదిరాజ్, కాళ్ల సజ్జు ముదిరాజ్,బర్రెంకల శ్రీను ముదిరాజ్, చిక్కుడు స్వామి ముదిరాజ్, బరెంకల రవి ముదిరాజ్, చిక్కుడు బాలమల్లు ముదిరాజ్, పిట్ల నరేష్ ముదిరాజ్, చిక్కుడు సుధాకర్ ముదిరాజ్, మరియు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మొక్క కాదు రేవంత్ రెడ్డి కెసిఆర్ మహా వృక్షం ఆ కొమ్మను కూడ తాకలేవు

**-తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు విరామం మాత్రమే ఇచ్చారు రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో నీ రాజకీయానికి స్వస్తి**

**-కెసిఆర్ తెచ్చిన తెలంగాణకు నువ్వు ముఖ్యమంత్రి అయ్యి కేసీఆర్ను విమర్శించడం సరైనది కాదు**

**-రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే గెలుపు**

**-రాయపోల్ తాజా మాజీ జెడ్పిటిసి లింగంపల్లి యాదగిరి**



రాయపోల్ నవంబర్ 21ప్రజా జ్యోతి

సిద్దిపేట జిల్లా రాయపోల్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి మాట్లాడుతూ కెసిఆర్ గత పది సంవత్సరాల నుండి తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు రైతులకు నీళ్లు నిధులు రైతు బంధు రైతు బీమా రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసి రైతులకు అందించిన ఘనత కేసీఆర్కే దక్కిందని రాయపోల్ జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అయినా ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన అన్నారు రాయపోల్ మండల తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నువ్వు ముఖ్యమంత్రివి అయినంత మాత్రాన కెసిఆర్ గారిని విమర్శించే స్థాయి నీది కాదని గుర్తుంచుకోమని లింగాయపల్లి యాదగిరి అన్నారు బుధవారం మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయకుంటే ఇవ్వాలా నువ్వు ముఖ్యమంత్రివి అయ్యేవాడివారేవంత్ రెడ్డి అని వారు అన్నారు. కేసీఆర్ మొక్క కాదని ఆయన మహావృక్షమని ఆ వృక్షం యొక్క కొమ్మను కూడా నువ్వు ముట్టుకోలేవని రేవంత్ రెడ్డి ని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ పాలన ఉన్నప్పుడు పరిశోధన కేంద్రా లకు కాళోజి పీవీ నర సింహారావు తెలంగాణ బిడ్డల పేర్లు పెట్టాడని ఇవాళ నువ్వు తెలంగాణకు సంబంధంలేని వాళ్ళ పేర్ల మీద తెలంగాణను ఏలాలని చూస్తున్నది నిజం కాదా కేసీఆర్ నిర్మించిన సచివాల యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు సంబంధము లేని వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి అపహాస్యం చేసింది నువ్వు కదాతెలంగాణ పోరాటంలో ఏనాడు కూడా పాల్గొనని నీకు తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మి ఎనటికీ ఒక సామెత ఉందే తియ్యటి మాటలకు తీర్థం పోతే మల్ల వచ్చేవరకు ఇల్లు కాలి పోయిందట సుఖదుఃఖ మెరుకలేనోనికి అధికారం ఇస్తే గద్దెనెక్కినంక తెద్దుచూపుతోంది నువ్వు కాదారేవంత్ రెడ్డి కేసీఆర్ ఇచ్చిన హామీలనే కాదు చెప్పనటువంటి పథకాలను ప్రవేశపెట్టి నిర్విఘ్నంగా కొనసాగించిన ఘనత ఇవాళ కేసీఆర్ గారిది రుణమాఫీ గురించి మాట్లాడతా ఉన్నావు కేసీఆర్ చేసిన రుణమాఫీ జరుగుతా ఉంటే ఎన్నికల సమయంలో కంప్లైంట్ చేసి రైతులకు రుణమాఫీ కాకుండా ఆపింది నువ్వు కాదా రైతులకు రైతుబంధు చేయకుండా ఆపింది నువ్వు కాదా డిసెంబర్ 9న గద్దెనెక్కి రైతుబంధు ఇస్తానని చెప్పి తెద్దు చూపింది నువ్వు కదా ఇవన్నీ మర్చిపోయి ఇవాళ ప్రగల్బాలు పలుకుతా ఉన్నవ్ పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే వాతలు ఎన్ని రోజుల్లో లేక మిగతా జంతువుల చేతిలో అవమానాలకు గురైనట్లు త్వరలోనే నీకు కూడా అదే శాస్తి జరుగుతుందని రేవంత్ రెడ్డి నీ మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి హెచ్చరించారు.

# ప్రభుత్వం దృష్టి చేర్యాల వైపు మళ్ళించడానికి సంకల్ప దీక్ష

**-జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్**



చేర్యాల ప్రజాజ్యోతి:

ప్రభుత్వం దృష్టి చేర్యాల వైపు మళ్ళించడానికి ప్రజా సంకల్ప దీక్ష నిర్వహిస్తున్నట్లు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో సంకల్ప దీక్షకు సంబంధించిన కరపత్రాలను జేఏసీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాల తరబడి ఘనమైన చరిత్ర కలిగిన చేర్యాల ప్రాంతం గత కొంతకాలం నుండి అనేక ఒడిదుడుకులను ఎదుర్కోవడం కారణంగా బలమైన స్థానిక రాజకీయ నాయకత్వం లేకపోవడం కారణంగా నేడు తన ఉనికి అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారిన దశలో ఈ ప్రాంత బిడ్డలుగా చేర్యాల ప్రాంతానికి పూర్వవైభవం మళ్లీ తీసుకురావడం కోసం ఈ ప్రాంత ప్రజలుగా ప్రజలతో మమేకమై రాజకీయ పార్టీలను ఒకే ఏజెండాపై తీసుకొచ్చి ఆ ఎజెండాలు ప్రజల ఎజెండాగా మార్చి రెవెన్యూ డివిజన్ సాధించి రానున్న రోజుల్లో 2026లోపు డిలిమిటేషన్ లో అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేసుకునే క్రమంలో ఈ నెల 30న నిర్వహించే ప్రజాసంకల్ప దీక్షకు సబ్బండ వర్గాల ప్రజలు ఆ దీక్షలో పాల్గొని బలమైనటువంటి ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం కోసమే ప్రజలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పుర్మ ఆగం రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి, గిరి కొండల్ రెడ్డి, తోకల ఉమారాణి, అందె అశోక్, అందె బీరయ్య, పిల్లి చంద్రం, చెరుకు రమణారెడ్డి, రామదుగు బాలరాజు, ఇర్రి ఉమాసురేశ్ రెడ్డి, చేటుకూరి కమలాకర్, పుర్మ సంజీవ రెడ్డి, తడక లింగమూర్తి, తాళ్లపల్లి రమేష్, ఆవుశర్ల యాదయ్య, ఎండీ. ఎక్బాల్, ఈరి భూమయ్య, కోల సాయిలు, ఎండీ. జహురుద్దీన్, అంబటి అంజయ్య గౌడ్, కరెడ్ల రఘుపతి రెడ్డి, టీవీ నారాయణ, జంగిలి యాదగిరి, మంకాల నగేష్, వలబోజు నర్సింహా చారి, సనవాల ప్రసాద్, పాకాల ఇసాక్, కామల్ల అనిల్, గూడ రాజిరెడ్డి, బండి శ్రీనివాస్, ఆరుట్ల వినిత్, పుట్ట రమేష్, సిద్దిరాం భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :



మిరుదొడ్డి మండలం అల్వాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నిఖిల్ ఎస్ జి ఎఫ్ అండర్ -14 విభాగంలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రఘునందన్ రావు గురువారం తెలిపారు. ఈ నెల 20 న కొండపాకలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబరిచి ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 22న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. ఉమ్మడి జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు, మధులతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ జేఏసీ సంకల్ప దీక్ష..

**చేర్యాల ప్రజాజ్యోతి :**




చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేస్తూ ప్రకటించాలని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు అనేక సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేయడం సరికాదని, ప్రతిపక్ష పార్టీలతో ఏర్పాటు కావాల్సిన జేఏసీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసుకోన్న అధికార కాంగ్రెస్ పార్టీ చేర్యాల ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్న పరిస్థితి ఉందని జేఏసీ నవంబర్ 30న సంకల్ప దీక్షకు పిలుపునివ్వడం అర్థరహితంగా ఉందని, ఈ దీక్ష చేర్యాల ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ జేఏసీ సంకల్ప దీక్ష చేపట్టుతుందని వీరికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ఈ సంకల్ప దీక్షను గాంధీభవన్లోనూ, సచివాలయం లోనూ నిర్వహిస్తే ఫలితం ఉంటుంది తప్ప చేర్యాల లో ఈ సంకల్ప దీక్ష చేయడం ప్రజలను మరోసారి మోసం చేయడమేనని దీన్ని మార్చుకుంటే మంచిదని కాంగ్రెస్ జేఏసీ చేపట్టే ఈ కపట దీక్షను చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, మేధావులు వ్యతిరేకించాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. బుధవారం రోజున చేర్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శిల తో అత్తిని శారద అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇందులో కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ జేఏసీగా ఏర్పడి రెవెన్యూ డివిజన్ అంశం గురించి ఉద్యమించడమే చేర్యాల ప్రాంత ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికేనని ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు అధికారం వస్తే వెంటనే రెవెన్యూ డివిజన్ గా చేర్యాలను ప్రకటిస్తామని హామీ ఇచ్చాడని, గత ప్రభుత్వం హయాంలో ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యక్షంగా చేర్యాల రెవెన్యూ డివిజన్ పోరాట కార్యక్రమానికి వచ్చి సంఘీభావం తెలపడం జరిగిందని ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికార పార్టీలో మంత్రిగా కొనసాగుతున్నారని చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి ఏర్పాటు చేసే దాంట్లో అధికార కాంగ్రెస్ పార్టీ కి జాప్యం ఎందుకని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ జేఏసీ గా ఏర్పడి ఉద్యమాలు చేయడం అర్థరహితమని చేర్యాల ప్రాంత ప్రజలను మభ్యపెట్టడానికి, మరొకసారి మోసగించడానికే జేఏసీ పేరుతో సంకల్ప దీక్షల పేరుతో ప్రజలలో నక్క వినయాలు ప్రదర్శించడం, కపట నాటకాలు ఆడడం సరికాదని నవంబర్ 30న చేర్యాలలో చేపట్టే సంకల్ప దీక్షను చేర్యాలలో కాకుండా హైదరాబాద్ గాంధీభవంలోనూ లేదా సచివాలయం ముందట చేస్తే చేర్యాల ప్రాంత కాంగ్రెస్ జేఏసీ నాయకులకు రెవెన్యూ డివిజన్ సాధించాలని సంకల్పం ఉన్నదని విశ్వసించే పరిస్థితి ఉంటదని ఈ సంకల్ప దీక్షను చేర్యాలలో చేయడం ముమ్మాటికి చేర్యాల ప్రాంత ప్రజలను అధికారంలో ఉండి రెవెన్యూ డివిజన్ ఇవ్వలేక చేస్తున్న చిత్తశుద్ధి లేని కపట నాటకాలని ఈ ప్రాంత ప్రజలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, మేధావులు దీన్ని ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి ,చొప్పరి రవి కుమార్, దాసరి ప్రశాంత్ ,నాలుగు మండలాల పార్టీ కార్యదర్శులు బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, ఎండి షఫీ, పోతిరెడ్డి రాజు, టౌన్ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

**సిద్దిపేట (మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :**




ఎన్నికలకు ముందు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు అన్ని రకాల సరు కుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై మోయలేని భారాలు మోపుతున్నారని ఈ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అక్బర్ పేట భూమ్పల్లి మండల సిపిఎం పార్టీప్రథమ మహాసభలు మండల నాయకులు లింగంపేట ఎల్లయ్య, గజ్జెల్లి విజయ, శాతరాసి శ్రీనివాస్, ల అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పెట్రోల్ ధరలు పెరగడంతో నిత్యవసర ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని అన్నారు. ఈ మధ్యకాలంలో మంచి నూనె పప్పులు, ఉల్లిగడ్డ, అల్లం ఎల్లిగడ్డ, కూరగాయలు నిత్యావసర వస్తువుల ధరలు అధికమయ్యాయని సామాన్యుడు కొనలేని స్థితి ఏర్పడుతుందని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే ప్రజా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మండలంలోని గ్రామాల సమస్యలపై సిపిఎం పార్టీ ప్రజలను ఐక్యంచేసి పోరాటాలు నిర్వహిస్తామని పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. గ్రామంలో విపరీతంగా కోతులు ఉండడంతో రైతుల పంటలను పాడు చేస్తున్నాయని, గ్రామంలో కూరగాయలు పండించే పరిస్థితి లేదని కోతుల వల్ల నిత్యవసర వస్తువుల్లో భాగమైన కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని ప్రభుత్వం వెంటనే ఈ కోతుల భారి నుండి రైతుల పంటలు కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని, ఇండ్లు లేని కుటుంబాలు ఉన్నాయని నూతనంగా రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేదలందరికీ నిర్మించి ఇవ్వాలని, రేషన్ కార్డులు మంజూరు చేసి బియ్యంతో పాటు 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని, దొడ్డు, సన్నధాన్యము అని తేడా లేకుండా మార్కెట్కు వచ్చిన ధాన్యానికి బోనస్ క్వింటాలకు 500 రైతులకు బోనస్ గా అందించాలని, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయాలని మహిళా సంఘాల ద్వారా డ్వాక్రా మహిళలందరికీ వడ్డీ లేని రుణాలు అందించాలని ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ మహాసభలో సిపిఎం రానున్న కాలంలో సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ఈ ఉద్యమాలకు ప్రజలు అండదండలు ఇవ్వాలని సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, బండకింది అరుణ్ కుమార్, సింగిరెడ్డి నవీన, జలిగాం శిరీష, ఇదారి క్రాంతి, కాముని మంజులత, విజయ, సుజాత పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది పేదలకు భరోసా



**రాయపోల్/ దౌల్తాబాద్ నవంబర్ 21 ప్రజా జ్యోతి**

దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామానికి చెందిన గడ్డమీది నాగలక్ష్మి తుప్పది బాబు లకు సహాయని చెక్కులను అందజేశారు సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోందని బిజెపి మండల ఉపాధ్యక్షుడు స్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామానికి చెందిన గడ్డమీది నాగలక్ష్మీ రూ. 33వేలు, తుప్పది బాబు రూ. 14,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు తిరుపతి, బిజెపి నాయకులు సత్తయ్య, వీరమ్మ యాదగిరి, వీరమ్మ చంద్రం, వేమ యాదగిరి, రాజు, సురేష్, కిష్టయ్య, చంద్రం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

**- మెదక్ ఆర్డీవో రమాదేవి**



**పాపన్నపేట,నవంబర్ 21(ప్రజాజ్యోతి):**

మెదక్ ఆర్డీవో రమాదేవి పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం పాపన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. లోడింగ్, అన్ లోడింగ్, ఈ ప్రక్రియ పూర్తయ్యే విధంగా పనులుచేయాలని అధికారులను, నిర్వాహకులను ఆమె ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు. ఇందులో భాగంగా ఎమ్మార్వో సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# షాపూర్ నగర్ లో హజరత్ జిందా షా మదర్ దర్గాలో ఘనంగా ఉర్స్ ఉత్సవాలు

**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ నగర్ వాసులు చోటు బాబా ఆధ్వర్యంలో హజరత్ జిందా షా మదర్ దర్గాలో జరిగిన 16వ ఉర్సు ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ-కార్పొరేటర్ పల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల వెంకటేష్, మధుసూదన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ లో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ అవినీతి సర్వే



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా సర్వే నిర్వహిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్ సికింద్రాబాద్ ప్రాంతంలో గురువారం పలు ఏరియాల్లో సర్వే నిర్వహించినట్లు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు అధికారుల ప్రవర్తన ఏలా ఉంది. లంచం కోసం ఎక్కువగా పీడించే ప్రభుత్వ శాఖలు ఏవి. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం పనితీరు ఏలా ఉంది అనే పలు అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తోంది. అందులో భాగంగా సోమవారం వారాసిగూడలో ప్రజలు, విద్యావేత్తలచే ఆన్‌లైన్ ద్వారా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యదర్శులు కొన్నే దేవేందర్, కోమటి రమేష్ బాబు, సభ్యులు ఇబ్రహీం, రమేష్ యాదవ్, సయ్యద్ నబీ, అశోక్, మహేష్, హుస్సేన్, ఖలీల్, నరేష్, ఆర్. రమేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పెరిగిందని బిల్డింగ్ యజమానులపై భారం వేయడం విరమించుకోవాలి

**– ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

**బాలానగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పెరిగిందని బిల్డింగ్ యజమానులపై భారం వేయడం విరమించుకోవాలని ప్రతి నగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టీఎస్పీడీసీఎల్ సంస్థ వారు 10 మీటర్లు దాటితే ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేసుకోవాలని కాలనీ వాసులకు దాదాపు 20 భవనాలకు నోటీసులు ఇవ్వడంతో కాలనీవాసులు గురువారం కార్పొరేటర్ సతీష్ గౌడ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు ఇస్తూ ఏనాడు ప్రజలను ఇబ్బంది పెట్టె విధంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే కరెంటు సరిగా ఇవ్వకపోగా ట్రాన్ఫర్ ను ఏర్పాటు చేసుకోవాలని, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువ ఉన్న బిల్డింగ్ యజానులకు ట్రాన్సార్మర్ ను పెట్టుకోవాలంటే ఒక బిల్డింగ్ 3,4 లక్షల వలకం వెచ్చించే స్థాయి స్తోమత లేదని, కాబట్టి ఈ ఆలోచనని విధానాన్ని వెంటనే విరమించుకోవాలని లేకపోతే తదుపరి కార్యాచరణ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఖచ్చితంగా ప్రజల పక్షాన పోరాడుతామని, ప్రభుత్వమే కొత్తగా అవసరమైన ట్రాన్స్‌ఫార్ చేయాలని కార్పొరేటర్ సతీష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు రాజేందర్ సతీష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్ కన్నయ్య సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా విజయోత్సవాలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకి లేవా

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రామగళ్ల నరేష్**

**చేర్యాల ప్రజాజ్యోతి:**



రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల చదువులకి ఆటంకం కలుగుతుందని ఫీజు బకాయిల విడుదల లేక రాష్ట్రంలో కళాశాలలు బంద్ చేసిన ప్రభుత్వం స్పందించకుండా మౌనంగా ఉంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, ప్రజా విజయోత్సవలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకి లేవా అని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గురువారం రోజున పెండింగ్ స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు బకాయిలు విడుదల లేకపోవడం మూలంగా విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం ఏ విధమైన ఇబ్బందులు పడుత ఉన్నారో అదేవిధంగా ప్రైవేట్ బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు కూడా సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, భవన కిరాయిలు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులతో కళాశాలలను నిర్వహణ చేయలేమని దసరా తర్వాత డిగ్రీ కళాశాలలు నాలుగు రోజులు నిరవధిక బంద్ చేస్తే వారంలో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి విడుదల చేయకపోవడం మూలంగా ఇచ్చిన మాట తప్పారని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్తుపై పడుతుందని ఓవైపు అనేక సెలవులు వల్ల ఇప్పుడిప్పుడే అకాడమిక్ తరగతులు సక్రమంగా జరుగుతూ కొన్ని యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల నిర్వహణ నాలుగు, అయిదు రోజుల్లో జరుగనున్నాయని, కొన్ని యూనివర్సిటీలో పరీక్ష ఫీజుల తేదీలు వచ్చాయని ఇప్పుడు బంద్ వల్ల విద్యార్థులు చాలా నష్టపోతారని, కొన్ని యూనివర్సిటీల్లో పరీక్షలు వాయిదా అంటూ ప్రచారం జరగటం వల్ల విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిల పట్ల మొండి నిర్లక్ష్యాన్ని విడాలని రేవంత్ రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఫీజు బకాయిలను తాము అధికారంలోకి రాగానే విడుదల చేస్తామని చెప్పారని నేడు అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా పెండింగ్ ఫీజు బకాయిలు ఇవ్వకపోవడం సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయడంలో సీఎం నిర్లక్ష్యం సరికాదని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆకుల శిరీష, ఎద్దు కార్తీక్, పోతుగంటి సాయికిరణ్, రమేష్, రాజు ,స్వప్న ,అంజలి, పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసినబిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం

**-నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్**

**-ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం**

**రాయపోల్ నవంబర్ 21 ప్రజాజ్యోతి**

పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాలంటే ఎంతో కష్టతరమవుతుందని సీఎం సహాయనిధి పథకం ద్వారా లబ్ది పొందుతూ మెరుగైన వైద్యం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేల్ రామచంద్రం అన్నారు. గురువారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామ లబ్దిదారునికి సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఇందుప్రియాల్ గ్రామంలో తొగుట్లచ్చు బాలపోచయ్య 20,500 వేల సీఎం సహాయ నిధి చెక్కు అందజేయడం జరిగిందన్నారు. నిరుపేద కుటుంబాల ప్రజలు అనారోగ్యం గురవుతే వైద్యం చేయించుకోవాలనుకుంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అలాంటిది సీఎం సహాయ నిధి ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా చికిత్స తీసుకోవచ్చున్నారు. పేదల పక్షాన పోరాడే ప్రజా నాయకులు ఎంపీ రఘునందన్ రావు, ఆయన సహకారంతోనే సీఎం సహాయం నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరు అనారోగ్యానికి గురైన సీఎం సహాయం నిధి పథకం ద్వారా లబ్ధి పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ పైన ఎమ్మెల్యేగా గెలిచి పదవులు అనుభవిస్తున్న అరికెపూడి గాంధీ

**-బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నా... కాంగ్రెస్ ఎమ్మెల్యే నా.... ప్రజలకు చెప్పి తీరాలి...**

**-ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదు...**

**- తెలంగాణ ఉద్యమకారుడు మనీష్....**

**కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**



రెండుసార్లు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన బీఫామ్ పైన ఎమ్మెల్యేగా గెలిచి పదవులు అనుభవించిన అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుడు మనీష్ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరయ్యారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలలో జోష్ నింపారు. వాటిని తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను తిట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజకీయ ప్రస్థానం మొదలై కౌన్సిలర్ నుండి వైస్ చైర్మన్ గా పదవులు చేపట్టేసి డివిజన్ ను అభివృద్ధి చేసిన ఎమ్మెల్యేను పిలిస్తే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజును కించపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గమైన పని అని మనీశ్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం 365 రోజులు టెంట్ వేసుకొని దీక్షలు చేసిన శంబిపూర్ రాజు కేసీఆర్ తో పాటుగా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన ఉద్యమకారుడిని తక్కువ చేసి మాట్లాడితే ఉద్యమకారులు ఊరుకోబోరని హెచ్చరించారు. అరికెపూడి గాంధీ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నా కాంగ్రెస్ ఎమ్మెల్యే నా కచ్చితంగా ప్రజలకు తేల్చి చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుడు మనీష్ అన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**– రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలి**

**– ధాన్యం కొనుగోలు తూకంలో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు**

**– చేవెళ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంథాలయ చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్**

**చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి):**

రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. గురువారం చేవెళ్ల మండలంలోని దామరగిద్ద జిన్నింగ్ మిల్లు, ఆలూరు గ్రామంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని, షాబాద్ మండలం సర్దార్ నగర్ మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణా రెడ్డి, స్థానిక నాయకులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. .రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని కోరారు. పత్తి, ధాన్యంలో చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని, ప్రభుత్వం సూచించిన దాని కంటే తేమ శాతం మించకూడదన్నారు. నాణ్యమైన పంటకు ఏగ్రేడ్ మద్దతు ధర వస్తుందన్నారు. రైతులు పండించిన పంటలు చేతికొచ్చిన యాలా దళారులు మాటు వేసి ఉంటారని అధిక ధర ఆశ చూపి తూకంలో మోసాలకు పాల్పడతారని గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు తూకం విషయంలో రైతులను దళారులు మోసం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మార్కెటింగ్ తూనిక కొలతల శాఖాధికారులు అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్య నారాయణ, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లేష్ జనార్ధన్, నరేందర్, శంకర్, ప్రభాకర్, చారి, ఆయా శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి అనుమతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**–టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి )**



గాజుల రామారం సర్కిల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తీవ్ర ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గాజులరామారం డివిజన్ పరిధిలో ఇంటి నిర్మాణాల అనుమతుల విషయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు నియమ, నిబంధనలను పాటించకుండా వక్ఫ్, దేవాదాయ శాఖల పేరు చెప్పి అనుమతులు ఇవ్వకుండా దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని, కోర్టు ఉత్తర్వులను పాటించకుండా చేద్దాంలే... చూద్దాం లే అనే ధోరణి వహించకుండా దరఖాస్తుదారులను ఇబ్బందులకు గురి చేయకుండా వెంటనే అనుమతులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, ఏసిపి రమేష్, టిపిఎస్ తుల్జా సింగ్, హెచ్ఐఎల్ కాలనీవాసులు అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, అంజయ్య, వీరయ్య చౌదరి, తాహేద్, శ్రీనివాస్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు రిజిస్ట్రేషన్లు పునరుద్ధరనకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బిల్డర్లు కృతజ్ఞతలు తెలిపారు.

**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ టౌన్ పరిధిలో అక్కడక్కడ వక్ఫ్ బోర్డ్ స్థలాల నెపం చూపిస్తూ, సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు గత కొద్ది కాలంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో, దానిని పునరుద్ధరించాలని కోరుతూ పద్మనగర్ ఫేస్ – 2 కాలనికి చెందిన పలువురు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ కలిసి గతంలో వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కూన శ్రీశైలం గౌడ్ తీసుకెళ్లారు. అదే విధంగా సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి పరిష్కారం చూపినందుకు శ్రీశైలం కుత్బుల్లాపూర్ బిల్డర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా షాపూర్ నగర్ లోని శ్రీశైలం గౌడ్ నివాసంలో ఆయనకు బిల్డర్లు కాలనీ వాసులు బొకే ఇచ్చి శాలువతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, దుర్గారావు, ఓబుల్ రెడ్డి, హర్ష, సత్యనారాయణ, రంగారావు, రాజనాల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, వెంకన్న, వెంకటరత్నం, రాజీవ్, వెంకటేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు

# కేశంపేటలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్



**కేశంపేట నవంబర్ 21 ప్రజా జ్యోతి**

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు కేశంపేట మండల కేంద్రంలోని పాఠశాల భవనాలలో హాస్టల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లలో సబ్ సెంటర్లలో స్పెషల్ డ్రైవ్ వారం రోజులు పాటు నిర్వహించాలని. జిల్లాకలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు ఎంపీ ఓ కృష్ణయ్య గ్రామ పంచాయతీ సిబ్బందితో ప్రైమరీ హెల్త్ సెంటర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను కేజీవిబీ పాటిగడ్డ స్కూల్ ను పరిశీలించరు గురువారం నుండి వారం రోజులపాటు శానిటేషన్ మరియు చెత్తాచెదారం లేకుండా చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఆదేశంలను జారీ చేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు..!

**నందిగామ, నవంబర్ 21(ప్రజాజ్యోతి):**



నందిగామ మండల పరిధిలోని నరసప్పగూడ నుంచి టెక్స్టైల్ పార్క్ వెళ్లే రోడ్డులో చేగూర్ రోడ్డు వద్ద గుంతలతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డును నరసప్పగూడకు చెందిన మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్ ముదిరాజ్ తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని. రైతులు ఇబ్బందులు పడుతున్నారని తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేయించారు.

# చేవెళ్ల ఇందిర మహిళా శక్తి ఉత్సవాలు

**– సంఘాలలో లేని మహిళలకు బొట్టుపెట్టి ఆహ్వానం**

**చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి):**



చేవెళ్ళ మండల పరిధిలోని గ్రామ సంఘాలలో ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలు జరిపారు. ప్రభుత్వం తలపెట్టిన ఇందిర మహిళా శక్తి ఉత్సవాలలో భాగంగా గురు వారం ప్రతి గ్రామ సంఘం పరిధిలో నిర్వహి ంచారు. ఈ కార్య క్రమంలో ఏపీఎం శోభరాణి పాల్గొని .సంఘాలలో లేనివారిని గుర్తించి వారిని సంఘంలోకి రమ్మని బొట్టుపెట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళా సంఘంలో ఉంటే ఉచిత భీమా ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే ఇందిరా మహిళా శక్తి పథకాలకు అర్హులు అవుతారన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు.సంఘంలో లేనట్లయితే భీమా సౌకర్యం కోల్పోతామని ప్రతి గ్రామంలోని గ్రామ అధ్యక్షురాలు వివోఏ లు సిసిలు మండల సమాఖ్య ప్రతినిధులు సంఘంలో లేని వారి ఇంటింటికి వెళ్లి చేర్పించడం జరిగింది. మండలంలో మొత్తం 192మందిని గుర్తించి సంఘంలో చేర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల రోజుల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం




**యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాల ఆవరణ, పరిసర ప్రాంతాల్లోని డ్రైనేజీ మురికి నీరు సమస్యాత్మకంగా మారింది. మురికి నీరు అంతా ఓ రైతు పొలంలోకి వచ్చి చేరుతుందని ఆ రైతు డ్రైనేజీని మూసి వేయించాడు. ఈ విషయమై అందిన ఫిర్యాదు మేరకు ఎంపీ ఓ శ్రీలత, ఏఈ సూర్యవంశీ ఇతర అధికారులు గురువారం డ్రైనేజీని, రైతుపొలాన్ని సందర్శించారు. పొలంలోనికి మురికి నీరు రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని నెలరోజులు వ్యవధి ఇవ్వాలని ఇందుకు రైతు ఒప్పుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి సుభాష్, పంచాయతీ కార్యదర్శి రమ్య ఇతరులు ఉన్నారు.

## ఘనంగా యువ నాయకుడు తుడుం శ్రీశైలం జన్మదిన వేడుకలు



**(ప్రజాజ్యోతి సెప్టెంబర్21/తలకొండపల్లి)**

రంగారెడ్డి తలకొండపల్లి మండల పరిధి లిమాదాయ పల్లి గ్రామ యువ నాయకుడు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ముఖ్య అనుచరుడు తుడుం శ్రీశైలం జన్మదిన సందర్భంగా హైదరా బాద్ లో తన స్వగృహంలో శాలువా కప్పి పూల బొకేతో సన్మానం చేసి కేక్ కట్ చేయించిన ఉప్పల వెంకటేష్ ఈ కార్యక్రమంలో గౌడ సంఘం తాలూకా అధ్యక్షుడు ముకురాల అశోక్ గౌడ్ యువ నాయకుడు మాడుగుల అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## మన్మరి గ్రామంలోని నీల్ల ట్యాంకర్ కు వెళ్లే నీల్ల పైప్ పగిలి ఇల్లు గోడ కూలే స్థితిలో ఉంది

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న జెట్టని వెంకటేష్**

**షాబాద్ ప్రజా జ్యోతి 21నవంబర్**



షాబాద్ మండలం మన్మరి గ్రామంలోని నీల్ల ట్యాంకర్ కు వెళ్లే నీల్ల పైపు ప్రైమరి స్కూల్ కు వెళ్లే దారి మధ్యలో పగలిపోవడం వల్ల ఇంటి గోడ కూలి పోయే పరిస్తితిలో ఉంది దయ చేసి నీల్లు రాకుండా చేయండి అంటూ గత వారం రోజు లుగా ఆవేదన వ్యక్తం చేసిన జెట్టని వెంకటేష్ గ్రామ సెక్రెటరీ జెర మా మీద దయ చూప్పండి అంటూ తన గోడు విన్నవించుకున్నారు...

# అక్రమ నిర్మాణాలను, అక్రమంగా రోడ్డు ఆపాలని కోరుతూనిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ఎండీ

**-షాబీర్అలీకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది.**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 21(ప్రజా జ్యోతి )**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను, అక్రమంగా రోడ్డు అక్రమనలను ఆపాలని కోరుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ.షాబీర్అలీ కి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ చుసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జి o2 పర్మిషన్ తీసుకొని జి o4, జి o5 బహుళ అంతస్థులు కడుతున్నారు అని అన్నారు. నిజాంపేట్ 90,94లో కూడా ఇలాంటి నిర్మాణాలు అనేకం జరిగాయి అని అప్పుడు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు వీటి పై దృష్టిలో పెట్టకుండా ఆ అధికారం మా చేతుల్లో లేదు అని చేతులు ఏతేశారు అని గుర్తు చేశారు. ఇప్పుడు అదే ఆదునుగా అక్కడి బిల్డర్లు రోడ్డును కూడా వదలకుండా రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. అని అన్నారు. అలాగే ఇక్కడ నిజాంపేట్లో కబ్జాలకు ప్రధాన కారణం సర్వే నెంబర్లో స్థలం, అంటే పొజిషన్ ఒకటి వుంటాది, పత్రలాలు అంటే డాక్యుమెంట్స్ ఒకటి ఉంటాయి . ఆ రెండు కలిపి కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాల ప్రక్కన ప్రవేటు స్థలం ఉంటుంది. ఆ సర్వే నెంబర్ వేసి కబ్జా దర్జాగా చేస్తున్నారు. దీని పై




హైడ్రా దృష్టిలో వుంది అని అన్నారు. అలాగే ప్రగతి నగర్ సాయి కీర్తి లేఔట్ అనుకోని వున్నా రోడ్డును పూర్తిగా ఆక్రమించి అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారు. పై వాటి పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేస్తే గతంలో వచ్చి కూల్చివేశారు. ఇప్పుడు ఏ కమిషనర్, అధికారులు స్థిరంగా లేకపోవడంతో కబ్జాదారులు ఇదే ఆదునుగా కబ్జాలకు పాల్పడుతున్నారు. కనుక వీటిని వెంటనే తొలిగించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రతిగటిస్తాము అని హేచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఆశీ యాదయ్య, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటికి విలువనిచ్చే రక్షించే పంచుకునే భవిష్యత్తును మనం నిర్మించుకోవచ్చు

**-ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబు**

**శేరిలింగంపల్లి,నవంబర్ 21 (ప్రజాజ్యోతి):**

కొత్త కరెన్సీ నీరు అనే థీమ్తో మూడు రోజుల పాటు జరిగే 30వ ఇండియన్ ప్లంబింగ్ కాన్ఫరెన్స్ నగరంలోని హైటెక్స్లో గురువారం ప్రారంభమైంది.నీరు భూమిపై అత్యంత విలువైన సహజ వనరులలో ఒకటి,ఇది అన్ని రకాల జీవులకు అవసరం. అయినప్పటికీ అది మనం రక్షించుకోవాల్సిన పరిమిత వనరు. దుర దృష్టవశాత్తు, నీరు దాని ప్రాముఖ్యత ఎల్లప్పుడూ గుర్తించబడదంలేదు.నీటి వ్యవస్థలను వ్యవస్థాపించడం నిర్వహించడంలో ప్లంబింగ్ పరిశ్రమ చేస్తున్న కృషి ఈ అమూల్యమైన వనరులను సంరక్షించడంలో సహాయపడుతుంది, భవిష్యత్ తరాలు పరిశుభ్రమైన, సురక్షితమైన నీటి ప్రయోజనాలను పొందగలవని నిర్ధారిస్తుంది, అని ఐ టి ఈ సి మంత్రి డి. శ్రీధర్ బాబు తన వీడియో సందేశంలో తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన వీడియో ప్లే చేయబడింది.పైపులు వేయడమే కాకుండా వాటిని అమర్చడానికి మాత్రమే కాకుండా ప్రజారోగ్యం, పర్యావరణ సుస్థిరతకు ప్లంబింగ్ నిపుణులు నిజమైన సంరక్షకులుగా ఉంటున్నారు.మీ పని ద్వారా, మీరు ఆరోగ్యకరమైన, కనెక్ట్ చేయబడిన ప్రపంచాన్ని సృష్టించేందుకు సహకరిస్తున్నారు. నీటి సంరక్షణను ప్రోత్సహించడం, ప్రతి చుక్కను లెక్కించడం, భవిష్యత్తు కోసం నీటిని ఆదా చేయడం



యొక్క ముఖ్యమైన ప్రాముఖ్యత గురించి సమాజాలకు అవగాహన కల్పించడం కొనసాగించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను. అని మంత్రి తెలిపారు.ఐపీఎ, విస్సర్ ల్యాబ్స్ మధ్య ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. దాని మార్పిడి జరిగింది.ఎగ్జిబిషన్ను కూడా ప్రారంభించారు. ఇది ఉత్పత్తులు,సేవలను ప్రదర్శించే 90-ప్లస్ స్టాల్స్ను కలిగి ఉంది.చంద్ర శేఖర్ గుప్తా,వి పిబి ఐపీఏ కార్యదర్శి రాహుల్ ధడ్ఫాలే, పలు చాప్టర్ల చాప్టర్ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివారంతో సదస్సు ముగియనుంది.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు కాలే యాదయ్య

**షాబాద్ ప్రజా జ్యోతి 21నవంబర్**

షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ మార్కెట్ లో వారి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఏ కాలే యాదయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ...రైతులు రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని,ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్,డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, సర్దార్ నగర్ గ్రామ పంచాయితీ సెక్రటరీ సుజాత, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మునగపాటి నర్సింలు, శ్రీరాం రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అశ్విని,ప్రభాకర్ రెడ్డి, కురువ గూడ మాజీ సర్పంచ్ మల్లికార్జున్, కక్కులూరు మాజీ సర్పంచ్ జీవన్ రెడ్డి, జంగయ్య, ఎండి అన్వర్ , అశోక్, కుమ్మరి చెన్నయ్య, మల్లారెడ్డి గూడెం మాజీ సర్పంచ్ జంగయ్య, అశోక్, కృష్ణాజి, కలాం, ప్రజాప్రతి నిధులు పార్టీ కార్యకర్తలు,రైతులు, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ముదిరాజ్ లు ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలి

- మండల ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్ ముదిరాజ్
- మండల కేంద్రంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): చెరువుల్లో, కుంటల్లో చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్న తమ జీవితాలు రోజురోజుకీ దయనీయంగా మారుతున్నాయని ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్ ముదిరాజ్ ఇతరులు అన్నారు. ముదిరాజ్ మహాసభ ఆవి ర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గురువారం ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ నాయకులు ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గణేష్ ఇతర నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు ముదిరాజ్ల అభివృద్ధికి ప్రత్యేకమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ముదిరాజుల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ముదిరాజ్ లు ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఉద్యమించాలన్నారు. సంఘం నాయకులు ఐక్యంగా ఉండి వృత్తిని కొనసాగించుకోవాలని ముదిరాజ్లు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులకు మత్స్య కార సొసైటీ ల చైర్మన్ కార్యదర్శులకు సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు గోదాస్ మహేందర్, సామ రాములు సుకం మహేందర్ మేకం శంకర్ గుండె మౌని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులను బీసీ ఏ లో చేర్చాలి



శామీర్ పేట్, నవంబర్ 21,(ప్రజాజ్యోతి) ముదిరాజులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని, వెనకబడి ఉన్న ముదిరాజులను బీసీ ఏ కేటగిరిలో చేర్చాలని జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, ఉమ్మడి శామీర్ పేట్ మండలం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కరకపట్ల రాము ముదిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ముదిరాజ్ మహాసభ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి ఎన్నికల మేనిఫెస్టో లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.తెలంగాణలో 60 లక్షల జనాభా కలిగినా కానీ ముదిరాజ్ కులం మాత్రం విద్య, ఉద్యోగాలలో వెనుకబడింది అన్నారు.ముదిరాజుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముదిరాజుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పర్ పల్లి మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి మైనబోయిన శంకరయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు కట్టెల రవీందర్ ముదిరాజ్, వల్లపు రామచందర్ ముదిరాజ్, మత్స్య కార్మిక సంఘం వైస్ ప్రెసిడెంట్ కుంట రమేష్ ముదిరాజ్, సంఘం సభ్యులు వల్లపు రాజు ముదిరాజ్, కట్టెల బాలకృష్ణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, యాదగిరి ముదిరాజ్, శీను ముదిరాజ్, గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్ 135 సర్వే నంబర్ డంపింగ్ యార్డ్ వెయ్యకూడదని సురంగల్ గ్రామస్తులు ఎమ్మార్వో కి వినతి పత్రం



మొయినాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో 135 సర్వే నెంబర్లు డంపింగ్ వెయ్యకూడదని స్థానిక తహసీల్దార్ గౌతమ్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన సురంగల్ గ్రామస్తులు. గురువారం నాడు మొయినాబాద్ మండల తహసీల్దార్ గౌతం కుమార్ కి సురంగల్ గ్రామంలో 135 వ సర్వే నెంబర్ లో పరిసర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్త ను సురంగల్ రెవెన్యూ లో డంపింగ్ యార్డ్ వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. అక్కడ వీకర్ సెక్షన్ కాలనీ మరియు పల్లె ప్రకృతి ఉంది అని కాబట్టి ప్రజలకు ఆరోగ్యాపరమైన ఇబ్బందులు మరియు డంపింగ్ యార్డ్ వాసనతో వాయు పరమైన రోగాలు వాటిలుతాయాన్ని గ్రామస్థులు తెలిపారు.దానివలన అక్కడ నివసించే నివాసితులు తీవ్ర ఆరోగ్యపరమైన సమస్యలు చవిచూడాల్సి వస్తుందని వాపోయారు. కాబట్టి దయచేసి అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, కండికొండ మల్లేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కండికొండ మహేష్ గౌడ్,బేగరి రాజు,మల్లేష్ గౌడ్,మేకల మాణిక్యం, ఎలాగని అశోక్ గౌడ్,కండికొండ శ్రీకాంత్ గౌడ్, ముద్దాపురం రాఘవేందర్ గౌడ్,ముద్దాపురం దేవేందర్ గౌడ్, చేగురి అరవింద్ గౌడ్, ఎలాగని శ్రీకాంత్,రాజేందర్ గౌడ్, పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలో పడి పాడి ఆవు మృతి



షాబాద్ ప్రజా జ్యోతి నవంబర్ 21 షాబాద్ మండలంలోని నరెడ్ల గూడ గ్రామంలో ఇంకుడు గుంత లో పడి పాడి ఆవు మృతి చెందిన సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. నరెడ్ల గూడ గ్రామానికి చెందిన బర్మా మల్లేష్ కు చెందిన పాడి ఆవు పొలం నుండి ఇంటికి వచ్చే దారిలో క్రీడా ప్రాంగణం,నర్సరీ వద్ద తీసిన ఇంకుడు గుంత లో పడి మృతి చెందింది.దీని విలువ సుమారుగా ఒక లక్ష రూపాయలు ఉంటుందని దీని మీదనే ఆధారపడి జీవనం సాగిస్తూ ఉండడంతో కుటుంబమంతా కన్నీటి పర్యంతమైయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైటుతో పాటు గ్రామ ప్రజలు సైతం కోరుతున్నారు...

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్




యాచారం, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): ఈనెల 21 నుంచి 27 వరకు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో పారిశుధ్యం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం అధికారులు పారిశుద్ధ్య సిబ్బందిచే పారిశుద్ధ్య పనుల్ని నిర్వహించారు. పాఠశాలల్లో, అంగన్వాడీల్లో, పంచాయతీ కార్యాల యాలు ఇతర అన్నిచోట్ల ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపుతో పాటు డ్రైనేజీల్లో వ్యర్థాల తొలగింపు, దోమల లార్వా నివారణకై పిచికారీ చేయడం, అన్నిచోట్ల మురుగు నీరు నిల్వ ఉండకుండా చేయడం, మురికి నీటి కాలువలపై పెరిగే కీటకాల నాశనానికి బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు వివిధ పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అధికారులు సూచించారు. గ్రామాల్లో తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించేందుకు సహకరించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## యెన్కెపల్లి మాలకుంట, లేడీకుంట చెరువులో మత్స్యకారులు చేపల పెంపకం

మొయినాబాద్ నవంబర్ 21 ( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మాలకుంట మరియు లేడికుంట చెరువులో టీపీసీసీ మత్స్యకార చైర్మన్ మెట్టు సాయికుమార్ యెన్కెపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్. ఆధ్వర్యంలో చేప పిల్లలను విడిచిపెట్టారు.రాష్ట్ర ప్రభుత్వం మత్సకారులను అధికార పథంలో నడపడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అని తెలిపారు. ఈ సందర్భంగా యెన్కెపల్లి మత్స్యకార సంఘం అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్ టీపీసీసీ మత్స్యకార చైర్మన్ మెట్టు సాయికుమార్ ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకార చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మత్స్యకార చైర్మన్ తలారి బిక్షపతి ముదిరాజ్, మత్స్యకారుల నాయకులు కావలి రమేష్ ముదిరాజ్, ఈదులకంటి శ్రీశైలం ముదిరాజ్,ఈదులకంటి మల్లేష్ ముదిరాజ్,కావలి గణేష్ ముదిరాజ్,కావలి నవీన్ ముదిరాజ్. మరియు కావలి ప్రవీణ్ ముదిరాజ్ .పాల్గొన్నారు.

## ఘట్కేసర్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఇంట్లో కులగణన సర్వే



**ఘట్కేసర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఇంట్లో గురువారం కులగణన అధికారులకు వివరాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కులగణన కార్యక్రమం చేపట్టిందని, బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన కులాల జాబితాని సిద్ధం చేసి అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా మంచి నిర్ణయం తీసుకోవడం శు భపరిణామం అని, కావున మేము సైతం మా యొక్క కుటుంబ వివరాలు కులగణన అధికారులకు అందించామని తెలుపుతూ అధికారులు కచ్చితత్వంతో కూడిన సర్వే నిర్వహించాలని ఎక్కడ ఏ పొరపాటు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అలాగే ప్రజలు కూడా కులగణన చేస్తున్న అధికారులకు సహకరించాలని అన్నారు.

## లగచర్ల భూ పోరాట రైతులకు సిపిఎం పార్టీ అండగా ఉంటుంది

**-సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మహమ్మద్ అలీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్21:**

లగచర్ల గ్రామంలో జరిగినటువంటి సంఘటనను అక్కడి ప్రజలకు అడిగి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి వివరిస్తామని లాగచర్ల సందర్శనకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఇచ్చిన పిలుపులో భాగంగా మద్దూరు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి మద్దూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంలో సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేపట్టడం అలాగే ఆ ప్రాంతం ప్రజలను భయాందోళన గురి చేయడం తగదన్నారు.అక్కడి ప్రజలను వారు కోరుకుంటున్నదేంటి వారి సమస్య ఏంటి అని తెలుసుకోవడం కోసం సందర్శించే కార్యక్రమం పెట్టుకుంటే ఈ కార్యక్రమాన్ని అడ్డగిస్తూ ముందస్తుగా నాయకులను అరెస్ట్ చేసి ఆపాలని చూస్తున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టాల్సినటువంటి అవసరం ఎంతగానో ఉందన్నారు.సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం ప్రజల సమస్యల కోసం పనిచేస్తున్న పార్టీ కాబట్టి అక్కడి ప్రజలకు అండగా ఉండి వారి సమస్యకు పరిష్కారం చూపిస్తుందని మరియు ఆ ప్రాంత ప్రజలు కోరుకునే విధంగా పోరాటాలు చేస్తుందని అన్నారు.ఈ అక్రమ అరెస్టులను మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అశోక్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ అలీ సిపిఎం పార్టీ మద్దూరు మండల నాయకులు హనుమంతు డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఏ గ్లోబల్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించనున్న ప్రధాని

**-నవంబర్ 25 నుండి 30 వరకు జరగనున్న ఈ కాన్ఫరెన్స్**

**ఘట్కేసర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**




దేశ రాజధానిలో జరగనున్న ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్(ఐసిఏ) గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం 'యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్స్ 2025'ని ప్రారంభిస్తారని సహకార కార్యదర్శి ఆశిష్ కుమార్ భూటానీ గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. ఐసిఏ యొక్క 130 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో, ప్రపంచ సహకార ఉద్యమానికి ప్రధాన సంస్థ, ఇఫ్కో చొరవతో ఐసిఏ జనరల్ అసెంబ్లీ, గ్లోబల్ కోఆపరేటివ్ కాన్ఫరెన్స్ కు భారతదేశం ఆతిథ్యమిస్తుందన్నారు. ఈ సందర్భంగా సహకార కార్యదర్శి ఆశిష్ కుమార్ భూటానీ మాట్లాడుతూ, నవంబర్ 25 న ఈవెంట్ ప్రారంభ సెషన్‌లో ప్రధాని 'యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్స్ 2025'ని లాంఛనంగా ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం-25పై స్మారక స్టాంప్‌ను కూడా విడుదల చేస్తారని, దాదాపు 3 వేల మంది ప్రతినిధులు హాజరవుతారని, అందులో 1,000 మంది విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు ఉంటారని ఆయన తెలిపారు. ఈవెంట్ యొక్క థీమ్ 'సహకార సంఘాలు అందరి శ్రేయస్సును నిర్మిస్తాయన్నారు. ఈ కార్యక్రమం కార్బన్ న్యూట్రల్‌గా ఉంటుందని, దేశ వ్యాప్తంగా 10,000 రావి చెట్లను నాటనున్నట్లు ఇఫ్కో ఎండి యూఎస్ అవస్థి పేర్కొన్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యం

**- డాక్టర్ విజయ శారద రెడ్డి**

**బంజారాహిల్స్, నవంబర్21(ప్రజాజ్యోతి) :**




అపరిమితమైన శక్తి సామర్థ్యాలు ఉండి కూడా తాము బలహీనులమని భావిస్తూ ఇంటికే పరిమితమవుతున్న మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించడం లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నట్లు మిస్సెస్ ఇంటర్నేషనల్ పేజెంట్ టైటిల్ కైవసం చేసుకున్న విద్యావేత్త డాక్టర్ విజయ శారదా రెడ్డి అన్నారు. బ్యాంకాక్ లో జరిగిన మిస్సెస్ ఏషియా ఇంటర్నేషనల్ పోటీలలో టైటిల్ విరమించుకున్న సందర్భంగా గురువారం బంజారాహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ లోని చిరు గ్రామంలో జన్మించిన తనకు డిగ్రీ రెండవ సంవత్సరం వివాహం జరిగిందని అన్నారు. భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యను పూర్తి చేసి విద్య ద్వారా నే విజ్ఞానం లభిస్తుందని బలంగా నమ్మి విద్యాసంస్థలను నెలకొల్పినట్లు చెప్పారు. అనంతరం వయస్సు కేవలం శరీరానికే మనసు కాదని ప్రతి మహిళకు వివరించే లక్ష్యంతో ఆరుపదల వయసులో అందాల పోటీలకు సిద్ధమైనట్లు చెప్పారు. భర్త కుమారులు కోడలు సైతం తన నిర్ణయాన్ని సమర్థించి ప్రోత్సహించడంతో అంతర్జాతీయ వేదికపై టైటిల్ కైవసం చేసుకున్నట్లు చెప్పారు. ఇది కేవలం తన కోసం చేసింది కాదని చిన్న చిన్న కారణాలతో ఇంటికి పరిమితం అవుతున్న మహిళలలో అంతర్లీనంగా ఉన్న శక్తిని ప్రేరేపించే లక్ష్యంతో చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి మహిళ తనకు నచ్చిన రంగంలో అద్భుతంగా రాణించి కుటుంబానికి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా అని తెలిపారు.

## యెన్కెపల్లి గ్రామ పంచాయతీకి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గ్రూప్ వన్ అధికారుల బృందం మహిళా సంఘాలను సందర్శించారు.

**మొయినాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**



మొయినాబాద్ మండల కేంద్రంలోని యెన్కెపల్లి గ్రామ పంచాయతీకి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గ్రూప్ వన్ అధికారుల బృందం మహిళా సంఘాలను సందర్శించారు. స్నేహ పొదుపు సంఘం సభ్యులు ఏ విధంగా సమావేశం నిర్వహించుకుంటున్నారు మరియు వారు ఏమి చర్చించుకుంటున్నారు పొదుపు సంఘంలో రాకముందు ఎలా ఉన్నారు, ఎలాంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు అని అధికారుల బృందం మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళ సంఘం వారు అధికారుల బృందానికి సమాధానం ఇస్తూ సంఘంలో రాకముందు బయటకు వెళ్లే వాళ్ళం అప్పులు ఇవ్వడానికి ఎవరు నమ్మేవాళ్ళు కాదు అని, ఒకవేళ ఇచ్చిన అధిక వడ్డీకి తీసుకునేవాళ్ళం అని తెలిపారు. ఇప్పుడు సంఘంలో చేరిన తర్వాత పొదుపు సంఘం బ్యాంక్ ల ద్వారా లోన్లు తీసుకుని కుట్టు మిషన్లు, బట్టల షాప్ లు, పిండి గిర్నీ, డైరీ ఫార్మ్ లు, ఆవులు గేదెల పెంపకం, పాల వ్యాపారం, స్పోర్ట్స్ షాప్స్, కిరణా షాప్స్ పెట్టుకొని అభివృద్ధి చెందుతున్నాము అని తెలిపారు. కాగా అభ్యర్థులు ఒక్కో సంఘానికి దాదాపుగా ఇరవై లక్షల రూపాయల వరకు లోన్లు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో 39 వరకు సంఘాలు ఉన్నాయని అన్నిటికి బ్యాంక్ లోన్లు దాదాపుగా 3.86 లక్షల వరకు ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింది అని వివరించారు. తర్వాత ఫ్యాన్సీ స్టోర్స్, టిఫిన్స్, కేటరింగ్ హోటల్స్ మరియు కిరణా షాప్స్, పిండి గిర్నీ షాప్స్ ని గ్రామంలో అధికారుల బృందం తిరిగి సందర్శించారు.ఒరిస్సా రాష్ట్రం నుండి వచ్చిన అధికారుల బృందం గ్రామ పొదుపు సంఘాల పని విధానాలు పట్ల సంతృప్తి చెందామని, గ్రామ సభ్యులను అభినందించారు. వారి రాష్ట్రంలో కూడా ఇదే విధంగా మహిళలను ప్రోత్సహించి వారి అభివృద్ధి కి బాటలు వేస్తామని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఐ ఆర్ డి అనిల్ కుమార్, ఎంపీడీఓ సంధ్య రాణి, ఏ పి ఎం రవీందర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, సీ సీ రమేష్, అధ్యక్షులు సంధ్య, వి ఓ ఏ ప్రవంతి, అర్చన, సంతోష, మంజుల, సంఘల సభ్యులు మరియు ఒరిస్సా అధికారుల బృందం పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన

**-ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల్( ప్రజాజ్యోతి) నవంబర్ 21:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలుగు పేట శివాలయం నందు గద్వాల మత్స్యకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్య కార్య దినోత్సవ సందర్భంగా తెలుగు ముదిరాజ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై తెలుగు ముదిరాజ్ జెండా ను ఎమ్మెల్యే చేతులకు మీదుగా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే కి తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూతెలుగు ముదిరాజ్ సోదరులు అందరికీ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మత్స్యకారులు అభివృద్ధి చెందాలి వారి కులవృత్తి అయిన చాపల వేటను మత్స్యకారులకు వృత్తిపరమైన వారికి అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వము కల్పించాలని అన్నారు.అదేవిధంగా భవిష్యత్తులో మత్స్యకారులను కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారి సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రభుత్వం కూడా కృషి చేయాలని సీఎం కి కోరడం జరుగుతుందని తెలిపారు.మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నాదృష్టికి తీసుకురండి ప్రత్యేకంగా వారికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. అదే విధంగా మత్స్యకారుల అభివృద్ధి కొరకు వారు ఆర్థికంగా బలోపేతం చెంచడం కొరకు ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లి మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గద్దం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ దౌలు, టి.శ్రీను,నరహరి గౌడ్ రిజ్వాన్, నాయకులు గోవిందు సతీష్ వంట భాస్కర్,దౌలన్న లక్ష్మన్న, కురుమన్న,మధు హనుమంతు. ఆంజనేయులు,కొత్త గణేష్ పరశు రాముడు. చందు,పాండు,హరి. నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్యం ఎంఈఓ ఆర్.అశోక్ కుమార్

**అలంపూర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**

పాఠశాలల్లో విజ్ఞానం వినోదంతోనే విద్యార్థుల్లో చైతన్యం పెంపొందుతుందని మండల విద్యాధికారి ఆర్.అశోక్ కుమార్ తెలిపారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలోత్సవం పిల్లల పండగ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హరిజనవాడలో ఉపన్యాస పోటీలను నిర్వహించారు. సీనియర్ విద్యార్థులకు సెల్ ఫోన్ లాభనష్టాల పైన మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. జూనియర్ విద్యార్థులకు పాఠశాల విద్య క్రమశిక్షణ అనే అంశాన్ని మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. 38 మంది విద్యార్థులు ఉపన్యాస పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ అశోక్ కుమార్, రిటైర్డ్ తెలుగు పండితులు ఇ.వెంకట్రామయ్య శెట్టి, జిహెచ్ఎం అమరేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిభ పోటీలు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం వినోదంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించేందుకు ఆసక్తి ఉన్నప్పటికీ వేదికలు లేక వారి నైపుణ్యం మధ్యలోనే ఆగిపోతుందన్నారు. బావి భారత పౌరులు కాబోయే కవులు, రచయితలు, గాయకులు వంటి కళా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇలాంటి సాంస్కృతిక పోటీలు అవసరమన్నారు. సామాజిక చైతన్యం కోసం పాటుపడే కళా సంస్థ ప్రజానాట్యమండలని తెలిపారు. వ్యక్తిత్వ వికాసానికి బాటలు వేసేందుకు ప్రతిభ పోటీలు దోహద పడతాయని, ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కుమార్, మహబూసాబ్, చంద్రశేఖర్, పార్వతమ్మ, బలగం నాగరాజు, లక్ష్మీకాంత, సోమన్న, ప్రజానాట్యమండలి నాయకులు అలీ అక్బర్, ఆశన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# మళ్ళీ విద్యార్థులకు పుగుల అన్నం

**-డీఈవో అబ్దుల్ ఘని నీ సస్పెండ్**


**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**

బుధవారం నారాయణపేట జిల్లా మాగనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థినీ,విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన మరవకముందే విద్యాశాఖ అధికారులు,రెవిన్యూ,ఫుడ్ సేఫ్టీ అధికారి అదే పాఠశాలలో ఉన్నప్పటికీ కూడా మళ్ళీ పురుగుల అన్నం విద్యార్థులకు వడ్డించడంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్నం భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన జరిగి 24 గంటలు కాకముందే గురువారం మధ్యాహ్నం భోజనం సమయానికి మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనంలో సైతం మళ్ళీ పురుగులు రావడంతో విద్యార్థులు పాఠశాలలో ధర్నా నిర్వహించారు. విద్యాశాఖ అధికారులతో పాటు రెవిన్యూ,ఫుడ్ సేఫ్టీ అధికారులు అక్కడే ఉన్నా కూడా గురువారం మధ్యాహ్నం విద్యార్థులకు పురుగుల అన్నం వడ్డించిన ఘటనను బాధ్యున్ని చేస్తూ జిల్లాజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు నారాయణపేట డీఈవో అబ్దుల్ ఘని నీ సస్పెండ్ తో పాటు ఆర్డీవో రాంచందర్,ఎంపిడిఓ రహ్మతుదిన్ ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ కు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు అడిషనల్ కలెక్టర్ బెన్ శాలోమ్ తెలిపారు.



# తిప్పారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో బోరు మోటర్ కేబుల్ చోరీ

**(ప్రజా జ్యోతి) వంగూరు నవంబర్ 2**



వంగూరు మండలం తిప్పారెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు మంచినీటి మోటర్ కేబుల్ వైరు చోరీ చేసినట్లు పాఠశాల హెచ్ఎం బాబురావు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగిందని అన్నారు. పాఠశాలలో జరిగిన దొంగతనంపై మండల ఎంఈఓకు సమాచారం ఇచ్చామని, పోలీసులకు ఫిర్యాదు చేశామని హెచ్ఎం పేర్కొన్నారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి

**-మండలం మైనార్టీ అధ్యక్షుడు ఖాజా బాబ**



**నాగర్ కర్నూల్, నవంబర్ 21(ప్రజా జ్యోతి)**

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఖాజా బాబు అన్నారు.గురువారం తూడుకుర్తి గ్రామంలోని భాగ్యనగర్ కాలనీలో కొనసాగుతున్న సమగ్రసర్వే ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు తప్పుడు మాటలతో ప్రజలను పట్టిస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని ఎలాంటి అనుమానాలకు గురి కాకుండా అందరు సర్వేకు సహకరించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):**

కల్వకుర్తి మండల పరిధిలోని మార్చల గ్రామానికి చెందిన గోరేటి సాయిలు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు గ్రామస్తుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆ కుటుంబానికి మూడు వేల రూపాయలు మరియు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి 6వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసానిచ్చారు. అందజేసిన వారిలో మాజీ సర్పంచ్దేశం సునీత వెంకట్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సంతోష్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ మదన్మోహన్ రావు, రంగయ్య, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం, టిఆర్ఎస్ నాయకులు భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, యువజన నాయకులు కిషోర్, పురుషోత్తం, బిజినపల్లి బాలరాజ్, గణేష్, ఆంజనేయులు, రమేష్, కృష్ణ, ఉన్నారు.

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదు

**–బిజెపి జిల్లా సభ్యత నమోదు కో కన్వీనర్ గవినోళ్ల ప్రసన్నా బలరాం రెడ్డి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**



ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థల్లో చదువుకుంటున్న పేద విద్యార్థుల ప్రాణాలకు పూర్తిగా భద్రత కరువైందని, ప్రతిరోజు విద్యార్థుల ప్రాణాలు పోతున్న ప్రభుత్వానికి పట్టింపు లేకపోయిందని బిజెపి జిల్లా సభ్యత నమోదు కో కన్వీనర్ గవినోళ్ల ప్రసన్నా బలరాం రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించి దాదాపు 110 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి కావడం వెనుక ప్రభుత్వ బాధ్యత రాహిత్యం ఉందన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆమె అన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతోపాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చూస్తుంటే విద్యా శాఖ పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.

## మిత్ర ఫ్యామిలీ దాబా - రెస్టారెంట్ ప్రారంభించిన

– గడ్డం.ప్రసాద్ కుమార్ ( తెలంగాణ శాసనసభాపతి )

- యన్.గిరిధర్ రెడ్డి ( తెలంగాణ సెట్విన్ చైర్మన్ )

- డా.ఎస్.ఉజ్వల్ రెడ్డి ( కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు )



**జహీరాబాద్, నవంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )**

పట్టణంలో మిత్ర ఫ్యామిలీ దాబా - రెస్టారెంట్ ని ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొని యాజమానులు బి.సంజీవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి కు శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం జహీరాబాద్ టౌన్ ఆదర్శ నగర్ కాలని గెస్ట్ హౌస్ కి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం. ప్రసాద్ కుమార్ మొదటి సారి రావడంతో తెలంగాణ సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి మరియు డా.ఉజ్వల్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ నాయకులు మరియు మాజీ వైస్ యంపిపి లు, మాజీ సర్పంచ్ లు, మాజీ యంపిటిసి లు, మాజీ కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ యన్.యస్.యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**



ఎండబెట్ల గ్రామంలో మెప్మా ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ధాన్యం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.వరి ధాన్యం సన్న రకమా, దొడ్డ రకమా అని గుర్తించే యంత్రంతో చేసే విధానాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. తేమశాతం పరిశీలించిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా యేర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.మిల్లర్ల వద్ద ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా రైతులను అడిగి ఆరా తీశారు . ఎక్కడ కూడా తరుగు, తాలు పేరిట కోతలు విధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంట వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్ లో ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2320 తో పాటు బోనస్ రూపేణా ప్రభుత్వం రూ.500 చొప్పున చెల్లించనుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మద్దతు ధర బ్యాంకు ఖాతాలలో జమ అయిన అనంతరం బోనస్ డబ్బులు కూడా జమ అవుతాయని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిప్యూటీ తాసిల్దార్ రాఘవేందర్ రెడ్డి ప్యాక్స్ సీఈవో శ్రీనివాసులు రైతులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**–జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**కల్వకుర్తి, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**



వెల్దండ మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించినారు. అనంతరం హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారికి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. బీసీ బాలుర వసతి గృహాన్ని కలియతిరిగి అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వంటగదిని పరిశీలించి పరిశుభ్ర వాతావరణంలో ఆహారం తయారు చేస్తున్నదీ లేనిదీ ఆరా తీశారు.హాస్టల్ సంక్షేమ అధికారి వంటవారితో మాట్లాడి విద్యార్థులకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత పాటిస్తున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పరిశుభ్ర వాతావరణంలో వండించి ఇవ్వాలని కలెక్టర్ ఈ సందర్భంగా హాస్టల్ సంక్షేమాధికారిని ఆదేశించారు.మెనూ ప్రకారం ఆహారం అందించకపోతే తమకు తెలియజేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. బీసీ బాలుర వసతి గృహంలో ఉన్న 150 మంది విద్యార్థులు వినియోగించే మరుగుదొడ్లను అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్వహణ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థుల గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు ఏమైనా రిపేరు ఉంటే తక్షణమే చేయించాలని, చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఖాజా అప్జల్ నాజిమ్ అలీ, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వెల్దండ తాహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్, వార్డెన్ రామకృష్ణ తదితరులు వెంట ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం

**–గొడుగు బాల్ చందర్ ముదిరాజ్ డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్**

**కల్వకుర్తి, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి ) :**



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గురువారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాగర్ కర్నూల్ జిల్లా డైరెక్టర్ గొడుగు బాల్ చందర్ ముదిరాజ్ మత్స్యకారుల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొడుగు బాల్ చందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మత్స్యకారులు, ముదిరాజులు నవంబర్ 21 రోజు గ్రామ గ్రామాన మత్స్యకారుల జెండాలను ఎగురవేయాలని కోరారు. చెరువులలో,సముద్రంలో ప్రాణాలను లెక్కచేయకుండా చాపల వేట చేస్తూ జీవనం కొనసాగిస్తున్న తెలుగు,ముదిరాజ్ కులస్తులే మత్స్యకారులు అని అన్నారు.తెలుగు,ముదిరాజులను బిసి-డి నుండి బీసీ-ఏ కు మార్చుతానని మహబూబ్ నగర్ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తర్నికల్ ఎఫ్సీఎస్ ఉపాధ్యక్షులు కొండ్ల ఆంజనేయులు. ముదిరాజ్ మహాసభ తర్నికల్ గ్రామ అధ్యక్షులు కొండ్ల జంగయ్య,ఆఫీస్ పెంటయ్య,కొండ్ల శ్రీను వాసులు, గారెల వెంకటయ్య,గారెల రాజు, కొండ్ల చిన్న జంగయ్య,గొడుగు పాండు,గొడుగు మహేందర్,ఆఫీస్ మహేష్,గారెల బాలు,గారెల అంజి, గొడుగు శివ,గొడుగు సుక్కయ్య,జి వెంకటయ్య,గొడుగు బాల్ రాజు, గొడుగు చరణ్ తేజ్, బక్కయ్య, బలుమూరు బుచ్చయ్య,సిహెచ్ చంద్రమౌళి,బాలయ్య,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేయడం తగదు

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**

**కల్వకుర్తి, నవంబర్ 21 ( ప్రజా జ్యోతి) :**

ప్రజా ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేయడం తగదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి హరీష్ రావు కురుమూర్తి పర్యటన సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీపై సిగ్గు లేకుండా అసత్య ఆరోపణలు చేయడం ఆయనకు తగదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేస్తామని పదేళ్లపాటు కాలయాపన చేసి రైతన్నలను నిలువు దోపిడీ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు రుణమాఫీ పై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిందని, అక్కడక్కడ సాంకేతిక కారణాలతో కొద్దిమంది రైతులకు రుణాలు మాఫీ కాలేదని అలాంటి రైతులను ఇప్పటికే గుర్తించామని వారికి డిసెంబర్ నాటికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. మన ప్రాంత ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం కొంత మంది నాయకులు జీర్ణించు కోలేక ప్రభుత్వాన్ని అవహేళన చేయడం వారికి తగదన్నారు.బిఆర్ఎస్ కార్యకర్తలను వడ్ల కుప్పల వద్ద పెట్టి, వారిచేత కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేయడం నీకు తగదన్నారు. ప్రభుత్వాన్ని అవహేళన చేయడం కోసం లగచర్ల సంఘటనలు ప్రోత్సహించడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రభుత్వంపై మీరు చల్లుతున్న బురదను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో



ప్రజలు మరోసారి మీకు తగిన బుద్ధి చెబుతారని ఏద్దేవా చేశారు. ప్రజలు విస్మరించిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలను వెంటబెట్టుకుని ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తే మా పాలమూరు ప్రజలు చూస్తూ ఊరుకోరని హరీష్ రావును హెచ్చరించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుకుంటూ ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం పై కుట్రపూరితంగా అసత్య ఆరోపణలు చేయడం హరీశ్ రావు దివాలాకోరు తనానికి నిదర్శనం అని మండిపడ్డారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి

**కోహెడ నవంబర్ 21( ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పీజు రీయింబర్స్ మెంట్ బకాయలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ చిట్యాల శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విద్యార్థులను చిన్న చూపు చూస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస అవసరాలు లేక




విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. వారి సమస్యలను ఎవరు పట్టించుకోవడం లేదు, ఇప్పటికే అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతూ వస్తున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే పెద విద్యార్థులకు ఉచిత విద్య పూర్తిగా దూరమవుతుంది. గత ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేసింది. కొత్త ప్రభుత్వం వచ్చాక అయినా ఈ తీరు మారకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రమంతటా దశలవారీగా ఉద్యమాలు చేపడతామన్నారు.

# గద్వాలలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

**-ప్రభుత్వానికి గండి కొడుతున్న ఇసుక మాఫియాలు**

**-వార్త రాసిన జర్నలిస్టుకు ఫోన్ చేసి ఇసుక మాఫియా బెదిరింపులు**

**-ఇసుక మాఫియాలు ఏం చేసినా ఊరుకున్నాలన జర్నలిస్టులు**

**-జర్నలిస్ట్ అంటేనే తప్పును తప్పు నిజం నిజాని రాసేదే జర్నలిస్టు**

**గద్వాల్( ప్రజాజ్యోతి) నవంబర్ 21:**

జోగులాంబ జిల్లాలో రోజు రోజుకు ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరి పోతున్నాయి ప్రభుత్వానికి గండి కొడుతూ రోజుకు వేలకు వేలు సంపాదిస్తున్నారు. ఐన చాలావరకు చూస్తూ ఊరుకున్నారు జర్నలిస్ట్ లు.కొంతమంది నాయకులు ఆధికారుల అండదండలతో ఇసుక మాఫియా అక్రమంగా ఇసుక కోడుతూ అక్రమార్జను పునుకుంటు అడ్డోచ్చినవారిపై దాడులకుదిగుతున్నారు. ఇదంతా కూడా రాజకీయ అండదండలతోనే నడుస్తూ ఉన్నది అందులో భాగంగా గద్వాల ఒక ప్రధాన పత్రికలో ఇసుక ఇసుకాసురుల నయా దందా అంటు ప్రచురితంకగా ఇసుక మాఫియాకు కట్టలతెంచిన ఆవేశం వచ్చింది రాసిన సదరు జర్నలిస్టుకు ఫోన్ కాల్ చేసి నువ్వు ఎక్కడున్నావ్ రా చెప్పు? నీఇంటి అడ్రస్ చెప్పురా,నీ అంతు చూస్తా అంటు దుర్భశలకు దిగాడు.అంతటితో ఆగాకుండా నానా బుతులు తిట్టడమే కాకుండా చంపుతానని ఇసుక మాఫియా బెదిరింపులకు పాల్పడిన ఘటన గద్వాల జిల్లా కేంద్రంలో



సంతరించుకుంది. జర్నలిస్టు కావాలని రాయలేదు కదా మరి వాళ్ళు ఏదో మేము కరెక్ట్ గా నడుపుతున్నాము అన్నటువంటి ఫీలింగ్ ఎందుకు వాళ్లకు మరి చేస్తున్నది తప్పు తప్పు అని రాయడం జరిగింది. నువ్వు ఎట్లా రాస్తవి? ఏ విధంగారాసినావు అని జర్నలిస్టును బెదిరించడం ఏమిట్టి ఈ సంఘటనపై గద్వాల జర్నలిస్టు సంఘాలు బగ్గుమన్నాయి.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సంఘటనపై గద్వాల సీఐ శ్రీనివాస్ ను కలిసి వార్త రాసిన జర్నలిస్టుపై దుర్భషలడిన ఇసుక మాఫియాకు చెందిన మహేందర్ గౌడ్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన గద్వాల సీఐ శ్రీనివాస్ మాట్లడుతూ, జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి బెదిరింపులకు పాల్పడిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# జె పి ఎల్ కన్వెన్షన్ లో విందు

**-ఉన్నోడికి ఒక న్యాయం లేని వాడికి ఒక న్యాయం**

**-బాధ వ్యక్తం చేస్తున్న వద్దే శివకుమార్**






**మొయినాబాద్ నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ రెవెన్యూ లోని జె. పి .ఎల్ .కన్వెన్షన్ లో విందు ఉండడంతో విందుకి హాజరైన కారు యజమాని వెనకాలకి రావడంతో యెన్కెపల్లి అనుబంధ గ్రామమైన జీవన్ గూడా చెందిన వడ్డే శివకుమార్ వయస్సు. 45 సంవత్సరాలు. ఇంట్లో మంచి నూనె లేకపోవడంతో నూనె తీసుకురావడానికి కోసం. వెళ్లి వస్తున్న శివకుమార్. జె .పి. ఎల్ కన్వెన్షన్ లో విందు కి వచ్చిన కారు నెంబర్ TS 07 FQ 2996. యజమాని వెనకాల కి రావడంతో శివకుమార్ అనే వ్యక్తి తన కారుకు ఢీకొనడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. శివకుమార్ నాకు కాకుండా వాళ్లకు ఇది జరుగుతే వారు ఊరుకునే వాళ్ళ అని బాధ వ్యక్తం చేశారు.

# మఖ్తల్ పోలీస్ స్టేషన్ కు బారికెట్స్, కుర్చీలు అందజేత

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):**

మఖ్తల్ పోలీస్ స్టేషన్ కు బారికెట్స్,1 సిట్టింగ్ స్టీల్ కుర్చీ,10 నీలకామ్లే కుర్చీలను క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారు అందజేశారు. బుధవారం నారాయణపేట క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రమాద హెచ్చరికల నిమిత్తం మఖ్తల్ పోలీస్ స్టేషన్ లో బాధితులకు సిబ్బందికి సౌకర్యార్థం బారికెట్స్,1 సిట్టింగ్ స్టీల్ కుర్చీ,10 నీలకామ్లే కుర్చీలను మక్తల్ బ్రాంచ్, గద్వాల్



ప్రాంతం,హనుమ్‌కొండ డివిజన్,ఏపీ టీఎస్ జోన్ వారి సౌజన్యంతో అందజేయడం జరిగిందని డెవిజినల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు అందించినజ్మా మెటీరియల్ నాణ్యతను అభినందించారు. మరియు మా సి ఎస్ ఆర్ కార్యకలాపాలు ఇతర మెట్రియల్స్‌లో కూడా ఇదే మద్దతును కొనసాగించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, ఎస్సై 2 ఆచారి, హెడ్ కానిస్టేబుల్ బలరాం,క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు ఏరియా మేనేజర్ చంద్రశేఖర్, ఏం సార్ ఏపీ రాష్ట్ర శాఖ బృందం బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీరు వృధ

- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న రైతులు



**చిన్నకోడూర్ ,నవంబర్ 21(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని పెద్దమ్మ గుడి దగ్గర, మాచాపు వెళ్ళే దారిలో గత పది రోజుల నుండి మిషన్ భగీరథి పైపులు లికేజ్ కావటం వలన. ఈ సందర్భంగా రైతు గొట్టిపర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ నీరు వృధాగా పోవటమే కాకుండా చుట్టూ పక్కల గల గృహాలకు మరియు రైతుల పొలం లోకి పోవటం తో ఇబ్బంది అవుతుందనీ ఈ సమస్యను అధికారులు తొందరగా పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు లను మరియు అధికారులను కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వెలు ఇవ్వాలి, పర్మనెంట్ చేయాలి

– సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్



**జహీరాబాద్, నవంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )**

ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలనీ,పర్మనెంట్ చేయాలని సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ కార్మికులకు వస్తున్న జీతాలు, సౌకర్యాలు సరిపోక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26వేల వేతనం ఇవ్వాలనీ, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయాలని కోరారు. లేనట్లయితే సీఐటియూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుపర్వైసర్ గౌస్, హాస్పిటల్ యూనియన్( సీఐటియూ) అధ్యక్షులు బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఎలీషా, నాయకులు ఆఖిల్, సుమలత, పవన్, కృష్ణ, వసీం, అనిల్, పాల్గొన్నారు.

# ప్రజలకు సహకరిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ట పెంచాలి





–జడ్చర్ల లో ఘనంగా పాసింగ్ అవుట్ పరేడ్
–స్వీకరించిన ఐపీఎస్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్స్ అఫీషియో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

**జడ్చర్ల నవంబర్ 21 (ప్రజా జ్యోతి)**

ప్రజల్లో పోలీస్ శాఖ మీద ఉన్న గౌరవం అభిమానం రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ శాఖ కు లేదని ఇంతటి గొప్ప శాఖలో విధులు నిర్వహించడానికి తాము కన్న ఉత్తమ పౌరులను కన్న తల్లిదండ్రులు వారిని పోలీస్ శాఖకు అప్పగించినందుకు వారికి అభినందనలు తెలుపుతున్నానని తెలంగాణ డిజిపి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 9 నెలల కఠిన మైన శిక్షణపూర్తి చేసుకున్న సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ అభ్యర్థుల అవుట్ పాసింగ్ ద్వారా ప్రజల్లో విధులు నిర్వహించాడానికి వెళ్తున్న అవుట్ పాసింగ్ కార్యక్రమాన్ని జడ్చర్ల పట్టణంలోని డిటిసి జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల పోలీసు శిక్షణా కేంద్రంలో నిర్వహించిన అవుట్ పాసింగ్ నందు 270 మంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కి చెందిన 9 నెలల ఇండక్షన్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిజిపి కొత్తకోట శ్రీనివాస రెడ్డి, ఐపిఎస్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ మరియు ఎక్స్ అఫిషియో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆఫ్ తెలంగాణ గవర్నమెంట్ హాజరైనారు. ఈసందర్భంగా డిజిపి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ పాసింగ్ అవుట్ పరేడ్ శిక్షణ, క్రమ శిక్షణా ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. 9 నెలల కఠోర శిక్షణతో మీరు మంచి ప్రదర్శనని ఇచ్చారని ఇంత మంచి శిక్షణ అందించి మిమ్మల్ని పూర్తి స్థాయి పోలీసుగా రూపొందించిన డిటిసి శిక్షణ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ సేవ చేయడానికి ఇంత మంచి ఉత్తమ పౌరులను కన్న తల్లిదండ్రులు మీరు వీరిని పోలీసు శాఖకు అప్పగించినందున మీకు నా అభినందనలు అని ఆయన అన్నారు. ఒక చిన్న తప్పు చేసిన అది శాఖ మొత్తానికి ఆపాదించే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఒక రకంగా మన యొక్క విధులు బాధ్యతలు కత్తి మీద సామలాంటివన్నారు. ప్రజలలో ఈరోజుకు పోలీస్ శాఖ మీద ఉన్న గౌరవం అభిమానం రాష్ట్రంలో గాని దేశంలో గాని ఏ శాఖకు లేదని అన్నారు. ఇది నా 30 సంవత్సరాల అనుభవంతో గర్వంగా చెబుతున్నాను. పోలీస్ ఉద్యోగం అనేది అన్ని ఉద్యోగాల లాగాకాకుండా కుటుంబ ధర్మం కన్నా వృత్తి ధర్మానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుందని ఎందుకంటే ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు చేయాల్సి వుందాలి ఇంకో విధంగా చెప్పాలంటే అనుక్షణం ప్రజలతో మమేకమై ప్రజల జీవితాల్లో భాగస్వాములై వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉంటుందని ఆయన అన్నారు. కాగా పోలీస్ శాఖకు ఎంపికై తొమ్మిది నెల కఠోర శిక్షణ పూర్తి చేసి నేడు చివరి పరేడ్ జరుగుతున్నందున 270 మంది నూతన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు జడ్చర్ల పట్టణంలోని డిటిసి పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలివచ్చి తమ పిల్లల పరేడ్ కవాతును వారు తిలకిస్తూ ఉద్వేగానికి లోనౌతు ఆ మధుర క్షణాలను కనులారా ఆస్వాదించారు శిక్షణలో పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందించారు శిక్షణ అనంతరం తమను చూడడానికి వచ్చిన తమ తల్లిదండ్రుల వద్దకు శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసులు వెళ్లి వారికి పాదాభివందనం చేస్తూ ఆనంద భాష్పాలు కార్చారు. ఈ పరేడ్లో జోనల్ 7 జోగులాంబ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ జిల్లా ఎస్పీ జానకి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ డిటిసి ప్రిన్సిపాల్ రాములు ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్ డిటిసి వైస్ ప్రిన్సిపాల్ నర్సింలు జెఆర్డిఎస్పి శ్రీనివాస్ డిసిఆర్బి డిఎస్పి రమణారెడ్డి జడ్చర్ల పట్టణ సిఐలు ఆదిరెడ్డి నాగార్జున గౌడ్ ఎస్టిటిసిఎస్ పోలీస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేతనాన్ని ఇప్పించిన బీఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

**కూకట్ పల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఎస్ ఎం ఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కొండాపూర్ మసీద్ బండ హైదరాబాద్ శేర్లింగంపల్లి నియోజ కవర్గం ఏరియాలో రాహుల్, అమరేంద్ర కుమార్, మనీష్, అనే భవన నిర్మాణ కార్మికులు కాంట్రాక్టర్ శివ వద్ద గత కొన్ని సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వారికి గత సంవత్సరం 2023 డిసెంబర్ నెల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం చేస్తూ మభ్య పెడుతూ కార్మికులను పంపించేవారు. కార్మికులు తర్జనభజన పడుతున్న సమయంలో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో తోటి భవన నిర్మాణ కార్మికుల ద్వారా తెలుసుకుని బీఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి భవన నిర్మాణ కార్మికులకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకున్నారు. అనంతరం వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, ఎస్ఎంఆర్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ శివతో మాట్లాడి భవన నిర్మాణ కార్మికులకు రావలసిన గత సంవత్సరం డిసెంబర్ నెల వేతనం గురించి పలుమార్లు చర్చించి, కార్మికులకు రావలసిన మొత్తం రూ.85 వేల వేతనాలను



ఇప్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కు కార్మికుల తరపున, కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.